జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 16 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 281 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

**విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం**

న్యూఢిల్లీ,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ

మిగతా1 2లో..

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

హైదరాబాద్,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు

మిగతా 2లో..

# హద్దులపై అభ్యంతరాలు

**జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు**

జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది.

## హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్

- నేడు విచారణ జరపనున్న హైకోర్టు
- జిహెచ్ఎంసిలో వార్డుల పునర్విభజన
- భారీగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేతలు
- ప్రధానంగా ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యేల అభ్యంతరం



హైదరాబాద్,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే

మిగతా 2లో..

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

**ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు**

అమ్మాన్,డిసెంబర్15(ప్రజాజ్యోతి): భారతీయ సంతతి భారత్–జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను

మిగతా 2లో..



## కామారెడ్డి జిల్లాలో దారుణం

- గెలిచిన సర్పంచ్ తమ్ముడి దాష్టీకం
- ఓడిన సర్పంచ్ అభ్యర్థి, తదితరులపై ట్రాక్టర్‌తో దాడి
- దాడిలో పలువురికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

కామారెడ్డి,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. అప్పుడే కక్షలు కార్పణ్యాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాతో బరిలోకి దిగిన అనేక మంది ఆశలు

మిగతా 12లో..

# పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం





- బీఆర్ఎస్ రెండో విడతలోనూ అద్భుత ఫలితం
- కాంగ్రెస్ మోసాలతో ప్రజలు విసుగెత్తారు
- రేవంత్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టం
- పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన కేటీఆర్
- రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాగిరి
- సోమార్‌పేట్ గ్రామ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

**తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు**

హైదరాబాద్, డిసెంబరు15(ప్రజాజ్యోతి): రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ

మిగతా 2లో..

# గాయకుడు బాలు అందరివాడు

- మన తెలుగవాడు కావడం గర్వకారణం
- స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
- బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు



హైదరాబాద్,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం

మిగతా 12లో..


అంతరాయం లేని బ్యాంకింగ్ సేవల కోసం

**మీ KYCని అప్–టు–డేట్ ఉంచండి**



**ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులేమీ లేకుంటే,**
పత్రం/ఆన్‌లైన్ బ్యాకింగ్/మొబైల్ బ్యాకింగ్/ఎటిఎం/మీ మొబైల్ నంబర్/ఇమెయిల్ ద్వారా మళ్లీ ఒకసారి KYC కోసం స్వీయ - ప్రకటనను మీ బ్యాంకు లేదా బిజినెస్ కరస్పాండెన్స్ (బిసి ల) వద్ద సమర్పించండి.

**ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులు జరిగి ఉంటే,**
కొత్తగా మార్పు చేయబడిన వివరాలతో కూడిన ఏదైన ఒక పత్రం యొక్క కాపీని సమర్పించండి అవి: ఆధార్/ఓటరు ఐడి కార్డ్/NREGA జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం.




**మీరు మీ సమీప బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా కూడా మీ KYCని అప్–టు–డేట్ చేసుకోవచ్చు.**

మరిన్ని వివరాలకు సందర్శించండి, https://rbikehtahai.rbi.org.in/KYC
అధికారక వాట్సాప్ నంబర్లు 99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## బిజెపి స్వయంకృతం !

పంచాయితీ ఎన్నికల్లో బిజెపి చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోఏక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా..తెలంగాణ బిజెపిలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పుకోదగ్గ రీతిలో రాష్ట్రానికి నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బిజెపిని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బిజెపి నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు. కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూములల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బిజెపి పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్ట్రానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబిసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తు న్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అధికారంలోకి వస్తామనుకున్న బిజెపిని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పుడ సర్పంచ్ ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ది చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బిజెపి పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్‌ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బిజెపికి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బిజెపి స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బిజెపి బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ది పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బిజెపి తెలంగాణలో మాత్రం చతికిల పడింది. ఇందుకు పార్టీ నేతల లోపభూయిష్ట విధానాలే కారణంగా చూడాలి.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని



నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్–జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఐ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.





## పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

మొదటిపేజీ తరువాయి..

ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని అన్నారు. ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు.రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు.కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుంభకోణాలపై అనునిత్యం బీఆర్ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుండెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమాజానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి విడిపించే ఈ పోరాటాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం అన్నారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుంది' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ఆ పార్టీ నాయకుల గూండాగిరి రోజురోజుకూ శృతి మించుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన అమానుష ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు తెగబడటం పిరికిపంద చర్య అని మండిపడ్డారు.
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్‌పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో బీఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బిట్ల బాలరాజు, ఫలితాల తర్వాత తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి ఇంటి ముందు కూర్చుని ఉన్నారు. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక మండల అధ్యక్షుడు సాయిబాబా ట్రాక్టర్‌తో అక్కడకు వచ్చి బీభత్సం సృష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. నన్ను ఎవరూ ఏం చేయలేరు అంటూ విర్రవీగుతూ.. నిల్చున్న వారిపైకి ట్రాక్టర్ ఎక్కించి ఢీకొట్టారు. ఈ దాడిలో బీఆర్ఎస్ అభ్యర్థి బాలరాజుతో పాటు ఆయన అనుచరులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే కేటీఆర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. పార్టీ వారికి అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు.అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్పీకి కేటీఆర్ స్వయంగా ఫోన్ చేశారు. సోమార్‌పేట్ ఘటనను వివరించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రజలు, కార్యకర్తలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదే అని ఆయన తేల్చిచెప్పారు.

## హద్దులపై అభ్యంతరాలు

మొదటిపేజీ తరువాయి..

పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల శివారు ప్రాంతాలను విలీనం చేయడంతో 300 వార్డులు ఏర్పడ్డాయి. అయితే దీనిపై అభ్యంతరాల స్వీకరణ సోమవారంతో పూర్తి అయ్యింది. ఈ క్రమంలో మంగళవారం బల్దియా ప్రత్యేక కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ కౌన్సిల్‌లో కార్పొరేటర్ల అభిప్రాయాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తీసుకోనున్నారు. తద్వారా వార్డులు పునర్విభజన ఏమైనా ఉంటే చేస్తారు. ఇప్పటి వరకు 1,328 అభ్యంతరాలు వచ్చాయి. ఆదివారం ఒక్కరోజే 227 అభ్యంతరాలు స్వీకరించారు అధికారులు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలోనే వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపడానికి జీహెచ్ఎంసీకి క్యూ కట్టారు నగర ఎమ్మెల్యేలు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశం అయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలంటూ మేయర్‌కు వినతిపత్రం ఇచ్చారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటలకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలవనున్నారు. నగర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు. వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపనున్నారు. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వార్డుల విభజనపై తమకు కన్ఫ్యూజన్ ఉందని తెలిపారు. డీ లిమిటేషన్‌పై అభ్యంతరం తెలపడానికి



కమిషనర్‌ను కలిశామని వెల్లడించారు. కనీసం తమకు సమాచారం లేకుండానే, ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండానే డీ లిమిటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డీ లిమిటేషన్‌పై కార్పొరేటర్లలో ఆవేదన ఉందని చెప్పుకొచ్చారు. తమ అభ్యంతరాలు మేయర్, కమిషనర్‌కి లిఖిత పూర్వకంగా ఇచ్చామని వివరించారు. జీహెచ్ఎంసీ విస్తరణ జరగడం బాగుందని.. కానీ తమకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని... వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. డివిజన్ల విభజనపై ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు గుర్తించామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కొన్ని డివిజన్‌లలో ఎక్కువ ఓట్లు మరికొన్ని డివిజన్‌లలో తక్కువ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రతి విషయాన్ని మేయర్, కమిషనర్‌లకు వివరించామని అన్నారు. కౌన్సిల్‌లో అభ్యంతరాలపై వివరంగా చర్చిస్తామని తెలిపారు. వార్డులు మార్పు చేయడానికి ఏం అవకాశం ఉందో గుర్తించాలని అన్నారు. హద్దులు తెలియకుండా అధికారులు వాటిని ఖరారు చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.

## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి



వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

## ఎంపిహెచ్‌డబ్ల్యు పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు

### విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిల పంపిణీ

ఖమ్మం,డిసెంబర్15(ప్రజాజ్యోతి): అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎం.పి.హెచ్.డబ్ల్యు పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిలు పంచి అభినందించారు. రాష్ట్రస్థాయిలో 2, 4, 5, 7, 8, 10 ర్యాంకులు.. జిల్లా స్థాయిలో మొదటి 15 ర్యాంకులు సాధించారు. గత మూడేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవడానికి విద్యార్థినులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతను కలెక్టర్ ప్రశంసించారు. పేద విద్యార్థినులు, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మహిళా ప్రాంగణంలో చదువుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, అందుకు అనుగుణంగా శ్రమిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, దీనికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు.

# అన్ని సౌకర్యాలు కలిగిన హైదరాబాద్‌ను దేశ రెండవ రాజధానిగా ఏర్పాటు చేయాలి



## జె నర్సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్సి సంక్షేమ సంఘం

**మంచిర్యాల, 15, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** భౌగోళికంగా అన్ని సౌకర్యాలు కలిగిన హైదరాబాద్‌ను దేశ రెండవ రాజధానిగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎస్సి సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ కోరారు. ఎస్సి సంక్షేమ సంఘం మంచిర్యాల కార్పొరేషన్ ముఖ్య నాయకుల సమావేశం శ్రీరాంపూర్ ఆర్ కే – 6 ఏరియాలోని ఎయిమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగింది. ఈ సమావేశానికి మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లడుతూ, మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సాధించడం కోసం సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆ మహనీయుల సిద్ధాంతాలను పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు .. త్యాగానికి నిలువెత్తు నిదర్శనం భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్త కాలలో ముద్రించాలని ఎస్సి సంక్షేమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ బోర్డ్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవ డం కోసం శిక్షణ ఇచ్చి ఏలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా లోన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎస్సిల సంక్షేమ కోసం సంక్షేమ భవనం ఏర్పాటు చేసుకోవడం కోసం స్థలాన్ని కేటాయించాలని జిల్లాలోని ఎమ్మెల్యేల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఇవ్వన్నీ సాధించడం కోసం జిల్లాలో మన సంఘం సిద్ధాంత పరంగా నిర్మాణం కావాలని అందుకు గ్రామ పట్టణ మండల నియోజకవర్గ కమిటీలను నిర్మించి జిల్లా కమిటీ పటిష్టపరచడం కోసం సంసిద్ధులై ముందుకు సాగాల న్నారు. ఈ సమావేశంలో సంఘం చేసిన తీర్మానాలు యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదం తెలిపారు. సభ్యత్వం సంఘ కమిటీలతో నిర్మాణం, ఆఫీస్ ఏర్పాటు చేయాలన్నారు .జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హాస్టల్లో పాఠశా లలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పాటించాలని తదితరా అంశాల పైన ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ సమావేశం సందర్భంగా మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులుగా శ్రీరాంపూర్ హిమ్మత్ నగర్ ప్రాంతానికి చెందిన జక్కె మొగిలిని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నస్పూర్ మున్సిపాలిటీ ఏరియా అధ్యక్షులు పర్లపెల్లి సారయ్య, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు పుట్ట రవి, మద్దెల స్వామి, దొంత మురళి, వార్డ్ ఇంచార్జి కౌటం క్రిష్ణ,నూకల రాజయ్య, అరుణక్కనగర్ ఏరియా ప్రధాన కార్యదర్శి భోగా శంకర్, నాయకులు బవండ్లపల్లి నర్సయ్య, సొల్లు కొమరయ్య, జక్కె మొగిలి, చెవుల వాసు, బేతే రాజశేఖర్, కనుమల్లా, అనిల్ కుమార్, వేముల మల్లమ్మ, కౌటం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# యువతను మత్తు నుండి కాపాడుదాం





**వాంకిడి, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి) :** నష ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు వాంకిడిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి అడిక్షన్ సెంటర్ ఇన్చార్జ్ ఎలాగతి సుచిత్ పాల్గొన్నారు. సుచిత్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు కానీ యువత మద్యానికి గంజాయికి డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల మత్తులో పడి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని సినిమాలు సోషల్ మీడియాలో ప్రభావంతో యువత డ్రగ్స్ వైపు మొగ్గు చూపడం విచారకరమని అన్నారు యోగా, ధ్యానం, క్రీడలు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

మత్తు పదార్థాలకు బానిస అయిన వారికి భరోసాగా ఆసిఫాబాద్ లో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణ ఉచిత వైద్యం కౌన్సిలింగ్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ ఫయాజుద్దీన్ వికాస్ శివ మేఘన పుష్పలత సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే



## రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు





**మంచిర్యాల, 15, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** త్వరలో తెలంగాణా రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సోమవారం మంచిర్యాల పట్టణం సుచిత్ర ఇన్ హాల్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అలాగే బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌లు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారని, నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అదే గ్రామాల్లో బీజేపీ పార్టీ సర్పంచ్‌లను, వార్డు సభ్యులను గెలిపించా రని, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఎమాజీ, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, బందెల రవి గౌడ్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గద్దం స్వామి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనవడు జన్మదిన సందర్భంగా పాఠశాలకు బహుమతి అందచేత



**జన్నారం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రానికి చెందిన కూర రవీందర్ అరుణ దంపతుల కుమార్తె శివ శ్రుతి, అల్లుడు శివ సుమన్‌ల కుమారుడు శివ శ్రేయాన్స్ జన్మదిన సందర్భంగా తాత రవీందర్ అరుణ దంపతులు సోమవారం రోజున అక్క పెల్లి కూడా ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో మనువడి జన్మదిన వేడుకలు నిర్వహించి రూపాయలు 15 వేల విలువ గల బ్యాండ్ ను పాఠశాలకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల తరఫున ఆ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.పుట్టినరోజు పేరిట ఫంక్షన్లు చేసి డబ్బులు వృధా చేయకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువును బహుమతిగా ఇవ్వడం అభినందించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, తేజ సుదీప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటేయండి

- శాంతి భద్రతే మా లక్ష్యం – ప్రజలకు అండగా మేమున్నాం
- ఎన్నికల నియమాలను • పోలింగ్ కేంద్రాల ప్రతి ఒక్కరు క్యూలైన్ పద్ధతిని పాటించాలి
- బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. గురుస్వామి



**బోథ్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బోథ్ మండల వ్యాప్తంగా జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని సీఐ డి.గురుస్వామి సోమవారం ప్రజలకు పలు సూచనలను ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వా తావరణంలో, నిష్పక్షపా తంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. అలాగే ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100, 200 మీటర్ల దూరంలో ఉండాలని, ప్రజలు అనవసరంగా గుమిగూడి ఉండరాదని, పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు, వాటర్ బాటిల్, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్దక్యూలైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు.

వాట్సాప్ నందు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే కించపరిచేలా పోస్టు లు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమాచారం ఉన్న దయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. గొడవలకు అల్లర్లకు పాల్పడకూడదని ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతి తో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసు కుని నిర్వహించుకోవాలని – టపాకాయలు పేల్చరాదనీ పేర్కొన్నారు.

# హ్యాట్రిక్ విజయం సాధించిన సర్పంచ్ కుటుంబానికి సన్మానించిన బిఆర్ఎస్



**జన్నారం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జన్నారం మండలంలోని కామన్ పెల్లి గ్రామ సర్పంచుగా 102 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పేరం శ్రీనివాస్ ను జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి అదే కుటుంబం నుండి పేరం శ్రీనివాస్ తల్లి పేరం శంకరవ్వ,ఆయన భార్య పేరం మానస,ప్రస్తుతం పేరం శ్రీనివాస్ లు సర్పంచ్‌గా వరుసగా హ్యాట్రిక్ విజయం సాధిస్తూ వస్తున్నారని అన్నారు.ఇలా 15 సంవత్సరాలు గా ఆయన కుటుంబం హ్యాట్రిక్ విజయం సాధించడం అంటే మాములు విషయం కాదని,గ్రామ ప్రజలు ఆయనపై నమ్మకంతోనే హ్యాట్రిక్ విజయం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పజల్ ఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీ ఖాన్, పొనకల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల రాండమైజేషన్ పూర్తి

– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో పకడ్బందీగా సాగిన రాండమైజేషన్ ప్రక్రియ





**నిర్మల్, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. రాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది ఆర్వో, ఓఆర్వోలను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు.అధికారులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి రెండు దశలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేశామని, మూడవ దశ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు.ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీతాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌ను కలిసిన కాంటాక్ట్ కార్మిక సంఘం నాయకులు



**మంచిర్యాల, 15, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం మంచిర్యాల ఆధ్వర్యంలో మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ను సోమవారం కాంట్రాక్ట్ కార్మికుల జీతాల కొరకు అలాగే సిడిఎంఎ ఆఫీసులో లేనటువంటి 75 మంది కార్మికుల జీతాల కొరకు తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం నాయకులు గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం ఆధ్వర్యంలో కలసి చర్చలు జరిపారు. దీనికిగాను కమిషనర్ స్పందించి శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు మొత్తం మంది కార్మికులకు అనగా విలీన గ్రామాలకు కలుపుకొని మొత్తం కార్మికులు సుమారుగా 516 మంది కార్మికులకు జీతాలు చెల్లించాలని కమిషనర్ కి ఆదేశాలు ఇవ్వడంతో కమిషనర్ ఈ నెల 17 తేదీ నుంచి 20 లోపు 516 మందికి అనగా మంచిర్యాల, నస్పూర్, విలీన గ్రామాల కార్మికులకు జీతాలు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికులు మాట్లాడుతూ, కలిసికట్టుగా ఉంటేనే కార్మికులు సమస్యలు రావని, వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, అలాగే ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న 68 మంది కార్మికులు, విభాగంలో పనిచేస్తున్నటువంటి ఎనిమిది మంది కార్మికులకు కూడా ఈరోజు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం తరపున వారికి అండగా ఉండి వేతనాలు వచ్చేలాగా కృషి చేశారని ఇది తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి మాత్రమే సాధ్యమవుతుందని మరొకసారి రుజువు చేశారని తెలిపారు. ఎప్పుడు కార్మికుల శ్రేయస్సు కోసం శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అండగా ఉంటున్నందుకు కార్పొరేషన్ కార్మికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, రామగిరి బానేష్, జిల్లా అధ్యక్షులు సుధమల్ల అశోక్ తేజ, ఆవునూరి గోపాల్, సుమన్, రేగుంట వేంకటి, సత్తయ్య,రత్నం, సవీన్,రాజ్ కుమార్,రవి, సురేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లి సర్పంచ్‌గా బూడిద మల్లేష్ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

– బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**మంచిర్యాల, 15, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం భీమారం మండలం ఆరేపల్లి గ్రామపంచాయతీ బహుజన్ సమాజ్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి బూడిద మల్లేష్ గ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు .ఆరేపల్లి గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించారు, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు అనంతరం ప్రజలను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, విద్యావంతుడు అందరికీ నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి ఆరేపల్లి గ్రామ ప్రజలు లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు ఆరేపల్లి అభివృద్ధి లేడీ పర్స్ అభ్యర్థి గెలిస్తేనే సాధ్యమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు బూడిద మల్లేష్ అన్నారు ఇలాంటి నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలుగా మనదే అని, బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల, జగిత్యాల జిల్లా జోనల్ ఇంచార్జి కాదాసి రవీందర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ జిల్లా ఇన్చార్జి దాగం శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల మరియు జగిత్యాల జిల్లాల జోనల్ ఇంచార్జి కాదాసి రవీందర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, ఆరేపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి బూడిద మల్లేష్ అయన మద్దతుదారులు పాల్గొన్నారు.

# కొండుకూర్ గ్రామాభివృద్ధికి పాటుపడుతా

– ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి



**కడెం, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కొండుకూర్ గ్రామంని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఇటీవల ఉప సర్పంచ్‌గా ఎన్ని కయిన పొద్దుటూరి సంపత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో తాను 5వ వార్డు సభ్యునిగా కొనసాగి కాలనీలో పలు అభి వృద్ధి పనులు చేశానని, ఇప్పుడు ఈ ఎన్నికల్లో 2వ వార్డుస భ్యునిగా భారీ మెజారిటీతో గెలుపొంది వార్డు సభ్యులు గ్రా మస్తుల సహకారంతో ఉప స ర్పంచ్‌గా ఎన్నుకున్నారని, ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నం దుకు ఆయన కృతజ్ఞతలు తె లుపుతూ గ్రామస్తులకి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ ద్రు ష్టికి తెస్తే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో పనులు చేయిస్తానని, ఈ పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని అన్నారు. నన్ను గెలిపించిన 2 వార్డు సభ్యులకి ప్రత్యేక ధ న్యవాదములు తెలిపారు.

# సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై హెల్త్ టాక్ నిర్వహించిన డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్




**మంచిర్యాల, 15, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిఎచ్ఎంసి పోచారం సర్కిల్ కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ యాజమాన్యం రిటైర్డ్ ఉద్యోగ కుటుంబాలకు, ఇతర ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కొరకు హెల్త్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, ప్రపంచం లో గుండె పోటు తరువాత ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి తో మరణిస్తున్నారని,ఆస్ట్రేలియా దేశం లో ఈ వ్యాధి ఎక్కువగా ఉందని,క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా జీవన శైలి, ఆహార అలవాట్లు మార్చుకొని, పొగాకు,ఆల్కహాల్ సేవించడం మానుకోవాలని, ముందుగా గుర్తిస్తే నిర్మూలించవచ్చని అన్నారు .ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డా. బి.మధుసూదన్ రావు మాట్లాడుతూ, ప్రజలు క్యాన్సర్ వ్యాధిలో ఎన్ని రకాలు, లక్షణాలు, ముందస్తుగా ఏ విధంగా పరీక్షించవచ్చో,నివారణ చర్యలు గురించి వివరించారు. డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ యూనిట్ హెడ్‌టి.శ్రీవల్లి మాట్లాడుతూ, విద్యానగర్, హైదరాబాద్‌లో ఉన్న వారికి హాస్పిటల్‌లో ఉచిత పరీక్షలతో పాటు తక్కువ ధరలో వైద్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కొట్టే మల్లయ్య, సత్యనారాయణ,ఎం.రాజా నర్సు,చుక్కల నర్సయ్య జి.వి రాజీ రెడ్డి, జి.కనకయ్య, , వెంకట స్వామి, రామ రాజు, ఏ.ప్రభాకర్, రఫిక్, ప్రతాప్ సింగ్ ,వెంకటాద్రి టౌన్ షిప్ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినోద్, శరబయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెండల్ వాడ సర్పంచ్‌గా మంచాల నిర్మల - లస్మన్న



**అదిలాబాద్ టౌన్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** బోరజ్ మండల్ పెండలవాడ సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మంచాల నిర్మల తన ప్రత్యర్థి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పై 115 ఓట్లతో గెలుపొందారు. సర్పంచ్ మంచాల నిర్మల – లస్మన్న మాట్లాడుతూ మాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

## మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలకు పోలీస్ బందోబస్త్:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల డిసెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎర్రవల్లి,ఇటిక్యాల,మనోపాడ్,ఉండవెల్లి,అలంపూర్ మండలాల్లో జరగనున్న నేపథ్యంలో,ఎన్నికలు




శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు విస్తృత పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు,ఐపీఎస్ తెలిపారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని,పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి,సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## దాదన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### -దాదన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి.ప్రతాప్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మండలం దాదన్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో సోమవారం చివరి రోజు కావడంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి.ప్రతాప్ రెడ్డి గ్రామ పెద్దలు యువకులు మహిళలతో కలిసి భారీ ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికల్లో దాదన్ పల్లి గ్రామ ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపించినప్పటికీ దాదన్ పల్లి ముంపు గ్రామం కావడంతో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని ముంపు గ్రామం కారణంగా గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడంతో మంపు గ్రామం కోసం దాదన్ పల్లి ప్రజలు 18 ఏళ్లు వనవాసం చేస్తున్నామన్నారు. కాబట్టి దాదన్ పల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ సెంటర్ చేయడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి.ప్రతాప్ రెడ్డి అన్నారు. దాదన్ పల్లి ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం ఆలోచన చేసి ఈనెల 17న జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఆర్ అండ్ ఆర్ సెంటర్ గా మార్చేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికి గడపగడపకు వెళ్లి నమూనా బ్యాలెట్ పేపర్లో కత్తెర గుర్తును చూయించి మన గ్రామం అభివృద్ధి చెందాలంటే కత్తెర గుర్తుపై ఓటు వేయండి అని ఓటర్లను కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో బి.వెంకటేష్, గుడిసె లింగప్ప, గుగ్గుల లక్ష్మణ్, అశోక్, కురువ భీమప్ప, రెడ్డప్ప, అంజిరెడ్డి, పరిగి అనుమంత్ రెడ్డి, కుమ్మరి లక్ష్మప్ప, బి నాగిరెడ్డి, గంగప్ప మహిళలు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటిటినుండి రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్ : డిసెంబర్ 15 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీతా రామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు 1972 నుండి ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేటి నుండి జనవరి 14 వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా నిర్వహిస్తునట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్



అయ్యంగార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక పూజలలో ప్రతిరోజు సుప్రభాత సేవ ఆరాధన,వేద మూర్తులైన బ్రాహ్మణులచే పాశుర పఠనం,తిరుప్పావై సేవా కాలం,సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారిచే ప్రత్యేక భజనలు,ప్రత్యేక తీర్థప్రసాదాల పంపిణీ,సామూహిక కుంకుమార్చన గోదామాతకు పుష్పాభిషేకం భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమమాలు మంగళవారం నాడు ప్రారంభం కావడంతో సాయంత్రం 6:00 గంటలకు ధనుర్మాసపు ప్రత్యేక పూజలు ప్రారంభించి,పాల్గొన్న భక్తులందరికి తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాంత భక్తులు ధనుర్మాస ప్రత్యేక పూజలలో పాల్గొని గోదాదేవి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు ప్రసాదాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.భక్తులు ధనుర్మాస పూజలకు రామాలయ ప్రధాన అర్చకులను నేరుగా లేదా 9440981253 లో సంప్రదించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ 3వ,విడత ఎన్నికల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి మూడవ విడత పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని,ఈనెల 17న,ఎన్నికలు జరిగే జిల్లాలోని ఆలంపూర్,ఇటిక్యాల,మానవపాడు, ఉండవెల్లి,ఎర్రవల్లి మండలాల్లో మొత్తం 700 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఏకగ్రీవాల అనంతరం మిగిలిన 638 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు.మూడవ విడత గ్రామ




పంచాయతీ ఎన్నికలలో 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని,పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్,ఈడియం శివ,ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### నిషేధాజ్ఞలు, సైలెంట్ పీరియడ్‌పై ఎస్పీ డి. జానకి కఠిన ఆదేశాలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. అడ్డాకుల, బాలానగర్, జడ్చర్ల, మూసాపేట, భూత్పూర్, నవాబ్‌పేట మండలాల్లో డిసెంబర్ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మూడో విడత ఎన్నికల సందర్భంగా 163 బీ ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా గుమికూడరాదని స్పష్టం చేశారు. డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్లు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల లేదా ఓటర్లు వెళ్లే మార్గాల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా



ప్రలోభాలు సృష్టించరాదని హెచ్చరించారు. ఓటర్లకు ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు, గుర్తు లేదా పార్టీ పేరు ఉండకూడదని, కేవలం తెల్ల కాగితంపై వార్డు నెంబర్ మరియు ఓటరు క్రమ సంఖ్య మాత్రమే రాసి ఇవ్వాలని ఆదేశించారు.

పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల భద్రతా దృష్ట్యా మద్యం దుకాణాలు డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 18 ఉదయం 10 గంటల వరకు పూర్తిగా మూసివేయాలని, మద్యం అక్రమ రవాణా, నిల్వ లేదా వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు గుర్తింపు కార్డులు మాత్రమే తీసుకురావాలని, ఇంక్, వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా అనుమానం కలిగించే ఇతర వస్తువులు అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో స్థానికేతరులు ఉండరాదని, ఓటు హక్కు వినియోగించుకున్న వెంటనే గుమిగూడకుండా తమ నివాసాలకు వెళ్లాలని సూచించారు. పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, ప్రదర్శనలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వచ్ఛంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ జానకి విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల ఆపద్బాంధవుడికి అంతర్జాతీయ గౌరవం

### - ఉద్యోగుల ఉద్యమానికి అంతర్జాతీయ గుర్తింపు గ్లోబల్ హానరరీ డాక్టరేట్‌తో రాజీవ్ రెడ్డి సేవలకు ఘన సత్కారం

మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) 1999–2000 సంవత్సరంలో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన గవినోళ్ళ రాజీవ్ రెడ్డి, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే




లక్ష్యంగా నిరంతరం పోరాటం చేస్తూ ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా మాట సహాయం మాత్రమే కాకుండా అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఉద్యోగుల ఆపద్బాంధవుడిగా నిలిచిన ఆయన సేవలకు తాజాగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. న్యూ ఢిల్లీలో నిర్వహించిన అవార్డు సెరిమనీలో రాజీవ్ రెడ్డికి గ్లోబల్ హానరరీ డాక్టరేట్ ఆఫ్ ఎక్సలెన్స్, రాష్ట్రీయ భారత్ సమ్మాన్ మరియు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ విభాగాలకు సంబంధించిన గౌరవ పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమ వేదికపై అవార్డు స్వీకరిస్తున్న దృశ్యాలు, సర్టిఫికెట్లు అందుకుంటున్న క్షణాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్న వయస్సులోనే కల్వకుర్తి తాలూకాలో ప్రజల్లో గుర్తింపు పొందిన రాజీవ్ రెడ్డి, క్రమంగా ఎదుగుతూ టి ఎన్ జీ ఓ అధ్యక్షుడిగా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జెఎసి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగుల సమస్యలపై తనదైన శైలిలో దూకుడైన కార్యాచరణతో, స్పష్టమైన వాదనలతో ముందుకు సాగుతూ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన నాయకుడిగా పేరు పొందారు.

అవార్డు కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని రాజీవ్ రెడ్డి సేవలను కొనియాడారు. వేదికపై అవార్డులు, సర్టిఫికెట్లు అందుకుంటూ, సహచరులతో కలిసి ఫోటోలకు పోజులిచ్చిన దృశ్యాలు ఉ



ద్యోగ వర్గాలకు గర్వకారణంగా నిలిచాయి. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన రాజీవ్ రెడ్డి సాధించిన ఈ గౌరవ డాక్టరేట్, భవిష్యత్‌లో మరింత ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగించేందుకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వసన్నద్ధం

### - డిసెంబర్ 17 పోలింగ్‌కు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మొదటి, రెండో విడత ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తయిన నేపథ్యంలో మూడో విడత ఎన్నికల నిర్వహణలో కూడా అదే స్థాయి అప్రమత్తత పాటించాలని సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాలకు చెందిన జోనల్ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల విద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వెబ్‌ఎక్స్ సమావేశం నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్‌కు ముందు రోజు డిసెంబర్ 16న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్స్‌ల పంపిణీకి క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జోన్, రూట్ వారీగా సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాటు చేసి పోలింగ్ సామగ్రి వేగంగా పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తయిన నేపథ్యంలో పి.ఓలు, ఓ.పి.ఓలను వార్డులు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, జోనల్ అధికారులు, పి.ఓలు, ఓ.పి.ఓలు ఉదయం 9 గంటల లోపు కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. ప్రత్యేక హాజరు కౌంటర్ ఏర్పాటు చేసి సిబ్బంది హాజరు నమోదు చేయాలని, మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని అధికారుల జాబితాను నివేదించాలని ఆదేశించారు.

చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ సామగ్రి పంపిణీ జరగాలని, బ్యాలెట్ పేపర్లు, ఫారం%–%9, ఇతర ఎన్నికల సామగ్రిని పి.ఓలకు అప్పగించాలని తెలిపారు. ఫారం%–%9 ప్రకారం సర్పంచ్, వార్డు వారీగా గుర్తులు, నోటా బ్యాలెట్ పేపర్లను పరిశీలించుకుని అంగీకార పత్రం తీసుకోవాలని సూచించారు. జనరల్, స్పెషల్, బ్యాలెట్ బాక్స్‌లను ఒకేసారి ఆలస్యం లేకుండా పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి తగిన భోజన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ సామగ్రి పంపిణీ అనంతరం మధ్యాహ్నం 1 గంటకు జోన్, రూట్ వారీగా ఏర్పాటు చేసిన బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్సులు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.

తహసీల్దార్లు 100 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేసి, ఏఎస్డీ (అబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితాను గ్రామపంచాయతీ, వార్డు వారీగా సిద్ధం చేసి పి.ఓలకు అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని, పోలింగ్ సిబ్బంది బసకు అనుకూలంగా పారిశుధ్యం, టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ శాతం పెంచేలా అవగాహన చర్యలు చేపట్టాలని సూచించారు. ఓట్ల లెక్కింపుకు అనువైన విశాలమైన గదులు, సరిపడా టేబుల్స్, తగిన వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, టేబుల్స్ మధ్య తగిన అంతరం ఉండాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలని, పోలింగ్ ముగిసిన వెంటనే వేగవంతంగా, జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ శాతాన్ని ప్రతి రెండు గంటలకు ఒకసారి (ఉదయం 9, 11, మధ్యాహ్నం 1) ఎన్నికల అధికారులకు నివేదించాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక ఫలితాలను ఆర్.ఓలు, తహసీల్దార్లు, జిల్లా అధికారులకు పంపించి అబ్జర్వర్ అనుమతితో ప్రకటించాలని, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు




తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ, ఇంచార్జి డీపీఓ వెంకట రెడ్డి, ఆర్డీఓ నవీన్, ట్రైనీ డీపీఓ నిఖిల, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దాదన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### -దాదన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి.ప్రతాప్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మండలం దాదన్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో సోమవారం చివరి రోజు కావడంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి.ప్రతాప్ రెడ్డి గ్రామ పెద్దలు యువకులు మహిళలతో కలిసి భారీ ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికల్లో దాదన్ పల్లి గ్రామ ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపించినప్పటికీ దాదన్ పల్లి ముంపు గ్రామం కావడంతో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని ముంపు గ్రామం కారణంగా గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడంతో మంపు గ్రామం కోసం దాదన్ పల్లి ప్రజలు 18 ఏళ్లు వనవాసం చేస్తున్నామన్నారు. కాబట్టి దాదన్ పల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ సెంటర్ చేయడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి.ప్రతాప్ రెడ్డి అన్నారు. దాదన్ పల్లి ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం ఆలోచన చేసి ఈనెల 17న జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఆర్ అండ్ ఆర్ సెంటర్ గా మార్చేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికి గడపగడపకు వెళ్లి నమూనా బ్యాలెట్ పేపర్లో కత్తెర గుర్తును చూయించి మన గ్రామం అభివృద్ధి చెందాలంటే కత్తెర గుర్తుపై ఓటు వేయండి అని ఓటర్లను కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో బి.వెంకటేష్, గుడిసె లింగప్ప, గుగ్గుల లక్ష్మణ్, అశోక్, కురువ భీమప్ప, రెడ్డప్ప, అంజిరెడ్డి, పరిగి అనుమంత్ రెడ్డి, కుమ్మరి లక్ష్మప్ప, బి నాగిరెడ్డి, గంగప్ప మహిళలు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి

### ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇచ్చి చూడండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

నాగర్ కర్నూల్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం లోని చందాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తమదైన శైలిలో సోమవారం ఉంగరం గుర్తు టీ షర్టులతో ప్రజలకు ఆకర్షించే విధంగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి



మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచ్గా ఆశీర్వదించి గెలిపిస్తే ప్రభుత్వ పరంగా సర్పంచ్లకు నెల వచ్చే వేతనాన్ని మొత్తాన్ని గ్రామ అభివృద్ధి కొరకు ఖర్చు చేస్తానని తిప్పర్తి పవన్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా అనునిత్యం గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, పెద్ద ఎత్తున నిధులు సేకరించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. తమ యొక్క సంకల్పం అవినీతి రహిత పాలన అందించడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. ఒక్క మారు చదువుకున్న వ్యక్తిగా నన్ను గ్రామ ప్రజలు ఓటు వేసి అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు ఆయన వినమ్రంగ విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పెద్దలు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 15 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో టైర్ ఫంచర్ షాప్ నిర్వాహకులు ఎండీ జహంగీర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు హాస్పిటల్ లో పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం బిఆర్ఎస్ అడ్డ



- న్యాయాన్ని గెలిపించిన నాగారం ప్రజలు..
- బిఆర్ఎస్ పార్టీని గెలిపించినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

**పరకాల, డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి) :** నాగారం గ్రామంలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన ఏరుకొండ రమాదేవి శ్రీనివాసు భారీ మెజార్టీతో విజయం సాధించడాన్ని పరకాల మాజీ వైస్ ఎంపీపీ, పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి స్వాగతించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయానికి, ధర్మానికి నిలబడి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించిన నాగారం గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పలు కుయుక్తులు పన్నుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బెదిరించేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు పెట్టిన ప్రతి అడ్డంకిని ఛాలెంజ్ గా తీసుకొని కాంగ్రెస్ సర్పంచ్ పీఠం ఎక్కేందుకు కృషి చేశామని అన్నారు. నాగారం ఎప్పటికీ బిఆర్ఎస్ అడ్డానే అని ప్రతి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రజలందరూ సహకరిస్తారని రాబోయే ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలను, అకృత్యాలను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ అకృత్యాలను భరించలేక గ్రామ ప్రజలు ఏకతాటిపై నిలిచి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో నాగారం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. నాగారం గ్రామం న్యాయం, ధర్మానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న మోగ్లీ చిత్ర యూనిట్





**హనుమకొండ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు మధ్యాహ్నం ఇటీవలే విడుదలైన మోగ్లీ చిత్రం హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిత్రం ఘన విజయం సాధించాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మహాదాశీర్వచన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి ప్రసాదా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తానుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర రావు, గౌండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, పర్యవేక్షకులు కొంతికుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అని శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలియచేశారు.

## ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యం - ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట-హనుమకొండ పరిధిలోని బోడగుట్ట, శాయంపేట ఎస్సీ కాలనీ, గుడి బండల్ డివిజన్లలో సుమారు రూ.1.70 కోట్లతో రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన చేసిన పనులను నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు జున్ను కనకయ్య యాదవ్‌కే పట్టం కట్టిన జమాల్ పురం గ్రామ ప్రజలు



**పర్వతగిరి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** జమాల్ పురం గ్రామంలో గత ఇరవై ఐదు సంవత్సరాలనుండి అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ముసుగులో కొందరు స్వార్థపరులు వ్యక్తిగతంగా టార్గెట్ చేసి ఎన్ని ఇబ్బందులు పెట్టినా కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టకుండా వారిని ఎదుర్కొంటూ రిజర్వేషన్ సహకరించక పోవడంతో ఉపసర్పంచ్‌గా, పార్టీ అధ్యక్షులుగా, ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా, కొనసాగుతూనే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వృద్ధులకు, మహిళలకు, యువకులకు, ప్రభుత్వం ద్వారా, మరియు స్వయంగా ఎంతో మందికి వివిధ రకాల సహాయ సహకారాలు అందించిన జున్ను కనకయ్య యాదవ్ ను, జమాల్ పురం గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, ప్రమాదంలో గాయపడి ఉండి కూడా తన సేవలు కొనసాగించిన వ్యక్తిని, ఎవరెన్ని కుట్రలు పన్నినా అవకాశం వచ్చినప్పుడు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారని, ప్రజలు నేతల మాటలు కాకుండా చేతల్లో అభివృద్ధిని చేసి చూపించే నాయకులనే తమ ప్రతినిధిగా ఎన్నుకుంటారని జున్ను కనకయ్య యాదవ్ గెలుపుతో మరోసారి తేటతెల్లం అయ్యింది. ఈ సందర్భంగా ఆయన జమాల్ పురం గ్రామ ప్రజకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుయజేశారు. భవిష్యత్తులో, రాజకీయాలతో సంబంధం లేకుండా గతంలో తాను చేసిన సేవలు కొనసాగిస్తానని, ప్రజలకు మరింత సేవ చెయ్యడానికి స్వచ్ఛందంగా సేవచేసే కార్యకర్తలను, మరియు వ్యక్తులను గుర్తించి, త్వరలోనే వారితో ఒక కమిటీ ఏర్పాటు చేసి ప్రజలకు మరింత సేవలు అందిస్తూనే అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సహకారంతో జమాల్ పురం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలపడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులే నాగార్జున డైయిరీ లక్ష్యం



**పరకాల, డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రాజిపేటలో నాగార్జున డైయిరీ మిల్క్ పార్లర్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. డివిజన్ సేల్స్ మేనేజర్ శివకుమార్, మాదారం పీఏసీఎస్ ఛైర్మన్ నల్లెల లింగమూర్తి చేతుల మీదుగా పార్లర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలతో కూడిన పాలు, పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా పట్టణాలు, గ్రామాల్లో పార్లర్లను విస్తరిస్తున్నామని తెలిపారు. పాడి రైతులు, యువతకు ఉపాధి కల్పించడంలో నాగార్జున డైయిరీ కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. కార్యక్రమంలో పార్లర్ నిర్వాహకుడు బిక్షపతి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జహంగీర్‌ను పరామర్శించిన సర్పంచ్ గారేసహేంద్ర బిక్షపతి

**రాయపర్తి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండల కేంద్రంలో 4 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాయపర్తికి చెందిన ఎం డి జహంగీర్‌ను వరంగల్ గార్డియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అతన్ని రాయపర్తి సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి పరమర్శించారు. తన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ మాజీ ఉపసర్పంచ్ మహమూద్, కోలా పవన్ హాజరు తదితరులు పాలుగోన్నారు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడవ విడతలో ఎన్నికలు జరుగనున్న కన్నాయిగూడెం, వాజేడు,వెంకటాపురం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్,అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు.ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత,విధులునిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు.

అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ తో సమీక్షించారు.గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

## రామ అభివృద్దే నా లక్ష్యం

**- సాధన పల్లి గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థి మిట్టపల్లి తిరుపతి**

**శాయంపేట డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** మండలంలోని సాధన పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థి మిట్టపల్లి తిరుపతి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీరుస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. సాధన పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేందుకు ముందుకు వస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## నూతన ప్రజా ప్రతి నిధులకు ఘన సన్మానం



**రాయపర్తి, డిసెంబర్ 15 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులకు రెడ్డి సంక్షేమ సంఘంఆధ్వర్యంలోసోమవారం మైలారం గ్రామంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేయాలని కోరారు. గెలుపొందిన వార్డు మెంబర్లను లాతకుల రత్నాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఈదులకంటి సుమతి మహేందర్ రెడ్డి వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా సన్మానితులు మాట్లాడుతూ తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం ప్రజాసేవలో ముందుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పరుపాటి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మ భూపాల్ రెడ్డి కార్యదర్శి ఈదులకంటి మహేందర్ రెడ్డి,ల్యాతకుల సుధాకర్ రెడ్డి, సురేం దర్ రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, యాకుబ్ రెడ్డి, చిట్టి రెడ్డి, పరు పాటి రాజేందర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి,ఇతర నాయకులు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరాలయంలో పిఠాధిపతి శ్రీ జగద్ గురుదవారాచార్య స్వామి పూజలు





**సుమారు 600 మంది సాధువులతో పుణ్య స్నానాలు**

**కాళేశ్వరం, డిసెంబర్, 15 (ప్రజాజ్యోతి) :** పవిత్ర పుణ్యం క్షేత్రమైన శ్రీ కాళేశ్వరాముక్తిశ్వరా దేవస్థానంలో సోమవారం పరమ పూజ్య మలుక్ పీఠాదీశ్వర్ శ్రీ జగద్ గురుదావరాచార్య స్వామి రాజేంద్ర దాస్ జి మహారాజ్ బృందావన్ యుపి సుమారు 600 మంది సాధువులతో గోదావరి నది పరిక్రమలో భాగంగా కాళేశ్వర త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తిశ్వర స్వామి వారి ఆలయంలో అభిషేకం చేయడం జరిగింది. వారు ముందుగా ఆలయ అధికారులు అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. స్వామి వారికిప్రత్యేక పూజలు పాలాభిషేకాలు (శుభనంద) పార్వతి అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి మహా ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసినారు. స్వామి జీ కాళేశ్వర క్షేత్రం విశిష్టత గురించి సరస్వతి పుష్కరాల గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ సిబ్బంది, భక్తులు, కాళేశ్వర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డీఎస్పీ సూర్య నారాయణ ఆధ్వర్యంలో బ్యాందొబస్త్ ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్లో చేరిన వలుపదాస్ చంద్రమౌళి



**శాయంపేట డిసెంబర్ 15 ప్రజాజ్యోతి :** గ్రామ టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న వలపదాసు చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం చంద్రమౌళి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. పార్టీ బలపరిచిన బాసని శాంత కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ చేరికతో శాయంపేట అభ్యర్థి గెలుపు ఖాయమైంది. రాజకీయం ఒక్కసారిగా రాత్రికి రాత్రి మలుపు తిరిగింది.

## మహమ్మద్ ఫకీర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ గారే సాహేంద్ర బిక్షపతి



**రాయపర్తి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మమ్మద్ పకీర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం మరణించిగా రాయపర్తి సర్పంచ్ గారె సాహెంద్ర బిక్షపతి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం అందించారు. విరి వెంట కోతి వీరన్న, కుంట రమేష్, మహిమద్, కోతి కళ్యాణ్, రఫి, యూషన్, గౌస్ ఖాన్, సెగొండ ప్రశాంత్, కోళ్ల పవన్, తదితరులు పాలుగోన్నారు.

## రేపే (17న) మూడవ విడత పోలింగ్ సమన్వయముతో నిర్వహించండి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. రేపే (ఈ నెల 17 వ తేదీన) మూడవ విడత ఎన్నికలు జరిగే దేవరోప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో చేయాలిసిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ, ఆర్డీవో లు, డి ఆర్డీ వో, డి, ఎస్ డి ఓ, ఆర్టీఓ, మండల స్పెషల్ అధికారులు, డీపీ ఓ, కలెక్టరేట్ ఏ ఓ, సూపరింటెండెంట్ లు, ఈడిఎం, తహసీల్దార్ లతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి సరిగ్గా జరగాలన్నారు. పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడా సిబ్బందిని పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కి సంబందించిన రిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్‌లకు తగ్గట్టుగా టి పోల్‌లో సబ్మిట్ చేయాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్‌లు, ఆర్వోలు, పిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్‌లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

## అబద్ధపు హామీల కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి) :** ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సోమవారం నడికుడ మండలం నార్లపూర్ గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పిల్లల తిరుపతి గెలుపు కోసం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ, పింఛన్లు, మహిళలకు ఆర్థిక సాయం వంటి హామీలను విస్మరించిందని ఆరోపించారు. గ్రామాలకు వచ్చి చెప్పే కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు తీర్పును గౌరవిస్తాం - ఓడిన సర్పంచ్- వార్డ్ సభ్యుల అభ్యర్థులు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబరు 15 (ప్రజాజ్యోతి) :** మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందిన సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులు ఓటరు తీర్పును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పే అంతిమమని పేర్కొంటూ, ఎన్నికల్లో గెలుపు-ఓటములు సహజ ప్రక్రియలో భాగమని వారు వ్యాఖ్యానించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోటీ చేశామని, అయితే ప్రజలు ఇచ్చిన తీర్పును హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. విజయం సాధించిన సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులు గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయ విభేదాలకు తావు లేకుండా గ్రామాల్లో ఐక్యతను కాపాడుకుంటూ, సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని ఓటమి చెందిన అభ్యర్థులు స్పష్టం చేశారు.

## ఖాతా తెరవని కాంగ్రెస్ పార్టీ

**- శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు**



**ఆలేరు డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో శ్రీనివాసపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరువలేదని గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వార్డు కూడా గెలవకపోవడం విడ్డూరం అన్నారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ గా గడ్డం ఇస్తారి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో 8 వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త గ్రామపంచాయతీ ఎలక్ట్రీషన్ భార్య సర్పంచ్



**నార్కట్ పల్లి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం పోతినేనిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గ్రామపంచాయతీ కార్మికుడు భార్య విజయం సాధించారు. సైదులు గ్రామపంచాయతీ లో ఎలక్ట్రిషన్ గా, ట్రాక్టర్ చోదకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈసారి సర్పంచ్ స్థానం జనరల్ మహిళలకు రిజర్వు కావడంతో ఆయన భార్య ప్రజ్ఞాపురం ఉమా బిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో దిగారు. సమీప ప్రత్యర్థి పై 132 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**





**ఆలేరు డిసెంబర్ 15 ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని వర్టూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సరిత మచందర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు తీర్చాలంటే సర్పంచి తో పాటు వార్డు మెంబర్లను కూడా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బుగ్గ కొమురయ్య, జూకంటి మధు, తదితరులు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**- గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం - మీ బిడ్డగా ఆశీర్వదించండి**

**- మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**- బిఆర్ఎస్ గుడిపల్లి సర్పంచ్ అభ్యర్థి కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**దేవరకొండ,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉండి ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమం, సేవ వంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ వస్తున్న గుడిపల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ మీ అమూల్యమైన ఓటు ను కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గెలుపే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి ప్రథమ కర్తవ్యం గా భావించి గ్రామం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కావాల్సిన, రావాలిసినా పనులన్నీ కూడా తూచా తప్పకుండా పారదర్శకంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించానాని తెలిపారు. గుడిపల్లి గ్రామపంచాయతీలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకంతో ముందుకెళు_న్నానని ప్రచారంలో భాగంగా గ్రామపంచాయతీ ఓటర్లను కోరారు.

## నాడుఆటో డ్రైవర్... నేడు పంచాయతీ సర్పంచ్

**- సర్పంచ్‌గా చరిత్ర సృష్టించిన ఆటో డ్రైవర్ - ఆటో స్టీరింగ్ నుంచి గ్రామ స్టీరింగ్ వరకు..**

**- ఎస్సీ జనరల్ స్థానంలో సర్పంచ్ గా ఎన్నికైన దళిత బిడ్డ పాక లింగయ్య**

**నిడమానూరు, డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి) :** సాధారణ ఆటో డ్రైవర్ గా ప్రజలకు సేవ చేస్తూ వచ్చిన ఆయన ఇప్పుడు గ్రామానికి నాయకుడైయ్యారు. ప్రజల నమ్మకం, గౌరవం, ఆప్యాయం ఓట్ల రూపంలో వ్యక్తమవడంతో సర్పంచ్ పదవికి 202ఓట్ల మోజార్టీ ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు .గురువారం జరిగిన సాధారణ ఎన్నికల్లో మండల పరిధిలోని రాజన్నగూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాక లింగయ్య ఎస్సీ జనరల్ స్థానం కావడంతో దళిత బిడ్డ ఘనవిజయం సాధించారు. ఈసందర్భంగా సర్పంచ్ గా గెలుపొందిన పాక లింగయ్య ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ..35సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ కుంటుంబాన్ని పోషిస్తున్నాడు. రాజన్నగూడెం గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామస్థుల సహకారంతో వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. ప్రజాసేవలో కొనసాగుతూ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ జనరల్ కేటాయించడంతో దళిత బిడ్డగా నాకు అవకాశం ఇచ్చి గ్రామానికి పంపిస్తే ఈ గ్రామ ప్రజలు ఒక బిడ్డగా నన్ను ఆదరించి మంచి మెజార్టీ తో గెలిపించారని అన్నారు. వారందరికి నేను జీవితాంతం రుణపడి ఉంటాను తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల మధ్యే తిరిగిన నాకు గ్రామస్థుల సమస్యలు బాగా తెలుసినవి , గ్రామ పెద్దలు,ఎమ్మెల్యే సహకారంతో ఈ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి ఇంటి సమస్యల పరిష్కారం తన లక్ష్యమని కొత్త సర్పంచ్ తన మొదటి స్పందనలో తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు ఎదుళ్ల నర్సింహరెడ్డి,సీనియర్ నాయకులు ముంగిశిమారయ్య, మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,మజ్జిగపు దయాకర్ రెడ్డి, దేవి రెడ్డి నాగిరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**ఆలేరు డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** గత ప్రభుత్వం మోట కొండూరు మండలానికి ఏమి చేసిందని గతంలో ఉన్న సర్పంచ్ కు ఓటు ఎందుకు వేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఓటర్లను అడిగారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మండలానికి ఆ ప్రభుత్వం ఏమి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపన చేసామన్నారు తొందరలోనే వాటిని పూర్తి చేస్తామన్నారు. గతంలో రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీను ఓడిపోవడం బాధాకరమన్నారు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలన్నారు. అందుకు భూమండ్ల జయమ్మ బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, మాజీ జెడ్పిటిసి కొంత మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ కొమురయ్య, మాజీ ఎంపీపీ అశోక్,నాయకులు ఎగిడి శ్రీశైలం, పిక్క శ్రీనివాస్, ఎగిడి రవి, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, కాంతి నాగరాజు, అందే అఖిల్, గాజుల దశరథ, వంగాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతురావు**



**గుండాల, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** పంచాయతీ ఎన్నికలను నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, వివాదాలు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతురావు ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఇప్పటికే మొదటి, రెండవ విడత ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయని, మూడవ విడత ఎన్నికలను కూడా మోడల్ ఎలక్షన్‌గా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 17న జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది తమ విధులను పూర్తిస్థాయిలో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఎక్కడా అలసత్వానికి తావు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చెక్‌లిస్ట్ ఆధారంగా పోలింగ్ సామాగ్రి అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతి మండలంలో అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న కాలంలో గ్రామపంచాయతీలు పూర్తిగా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారాలన్న ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాల్లో సహజత్వం ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీటిని మట్టికుండలు, మట్టి గ్లాసులలో, స్టీల్ గ్లాసులలో అందించాలని, తోరణాలు కొబ్బరి ఆకులు, మామిడాకులతో అలంకరించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది భోజనాలు కూడా అరటాకులలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల ద్వారా గ్రామాల్లో గ్రీన్ గ్రామాల దిశగా అడుగులు వేయడమే లక్ష్యమని, ఇది భవిష్యత్తులో గ్రామాల సమగ్ర అభివృద్ధికి తొలి మెట్టుగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి ప్రలోభాలకు, డబ్బు లేదా మద్యానికి లొంగకుండా తమకు నచ్చిన అరత గల నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. సరైన నాయకత్వాన్ని ఎన్నుకుంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా జిల్లా, రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో ఓటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. బొమ్మలరామారం, నారాయణపురం గ్రామాల్లో "మేము ఓటు అమ్ముకోము" అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం నెలకొందని తెలిపారు. ఇలాంటి మార్పు అన్ని గ్రామాల్లో రావాలని, రానున్న ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగాలని జిల్లా యంత్రాంగం సంకల్పంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపిఓ సలీం, ఎన్నికల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా - బిజెపి,పార్టీ సర్పంచి అభ్యర్థి



**ఆలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** ఓటు వేసి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి పల్ల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిల్వార్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పల్ల జితేందర్ రెడ్డి గ్రామంలో గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామంలో ఉన్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందని,తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో యువతకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. గ్రామ చెరువు సుందరకరణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పల్ల వెంకట్ రెడ్డి,ఆలేరు పిఏసిఎస్ మాజీ చైర్మన్ పల్ల జోగి రెడ్డి,మాజీ సర్పంచులు సీసా బాలరాజు,మచ్చ సత్యనారాయణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి, నాయకులు శేఖర్, సత్యనారాయణ, రఘుపతి రెడ్డి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కిరాజు వెంకట్రావు మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు



**- అక్కిరాజు వెంకట్రావు సేవలు చిరస్మరణీయం**

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య**



**కోదాడ టౌన్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు, మాజీ వ్యాయామ ఉపాధ్యాయుడు అక్కిరాజు వెంకట్రావు మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన అక్కిరాజు వెంకట్రావు సంతాప సభలో ముందుగా సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా భవన నిర్మాణంతో పాటు సంఘ అభివృద్ధికి మొదటినుంచి ఆయన విశేష సేవలు చేశారని ఆయన సేవలను స్మరించారు.

కోదాడలో ఎక్కడ క్రీడలు జరిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సొంత ఖర్చులతో క్రీడా సామాగ్రిని అందించేవారని ఆయన మృతి తమను ఎంతో కలచి వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాస రావు, విద్యాసాగర్, రవీంద్రనాథ్ ఠాగూర్, రఘువర ప్రసాద్, వీరబాబు, ఖలీల్ అహ్మద్, జానయ్య, హాజీ నాయక్,యాస్దని, భ్రమరాంబ, వీరారెడ్డి, ఓరుగంటి సత్యనారాయణ, భూపాల్ రెడ్డి,బాలేమియా, బిక్షం, తిరుపతమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు శోభ, అనంత రాములు, సీనియర్ సభ్యులు హరిబాబు, రంగారావు, వరప్రసాద్ రావు, వెంకట్రావు గారి సతీమణి ఏ వరలక్ష్మి, వారి కుమారులు ప్రభంజన్, ఫణి,కుటుంబ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీతో ఇండిపెండెంట్ అభ్యర్థి బల్గూరి స్నేహ దుర్గయ్య ఘనవిజయం

**- విద్యావంతులు, యువత గ్రామ అభివృద్ధి వైపే అడుగులు**

**- నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన గణపవరం విద్యావంతులు, మేధావులు, యువత, ప్రజలకు ధన్యవాదాలు**

**- గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతా - గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య**




**కోదాడ టౌన్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కోదాడ, మండల పరిధిలోని గణపవరం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బల్గూరి స్నేహ దుర్గయ్య పోటీలో ఉన్న నాటి నుండి నేటి వరకు ఉత్కంఠ భరితంగానే ఉన్న సంఘటన తెలిసింది. ఎట్టకేలకు స్వతంత్ర అభ్యర్థికి గ్రామ విద్యావంతులు మేధావులు ప్రజలు పట్టం కట్టారు. 1992-93 పదవ తరగతి బ్యాచ్ మొదటినుండి స్నేహకు అండగా ఉంటూ స్వతహాగా వారి ఖర్చులను వారి ఖర్చు పెట్టుకుంటూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించి విజయానికి ముందడుగు వేశారు. ఈ టెన్త్ బ్యాచ్ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన సంఘటనలను ప్రజలకు తెలియజేయడం వలన వారిలో స్వతంత్ర అభ్యర్థి బలంగా నాటుక పోయారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. బల్గూరి స్నేహ దుర్గయ్య గెలుపుకై నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో విద్యావంతురాలను, సేవ కార్యక్రమాలలో నేను సైతం అంటూ ముందు ఉండటంవలనే ఈరోజు నా గెలుపుకు మలుపుల బాట వేసినారని గుర్తు చేశారు. గ్రామంలో మొత్తం 3200 మంది ఓటర్లు ఉండగా 12 మంది వార్డు నెంబర్లకు 6 నెంబర్లు మాకు రాగా ప్రత్యర్థులకు ఆరు మెంబర్లు గెలిచారు. నన్ను 250 ఓట్ల మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు నిరంతరము రుణపడి ఉంటానని అన్నారు. గణపవరం గ్రామంలో 450 సంవత్సరాల చరిత్ర గల వరవర రంగనాయక స్వామి దేవాలయం సౌత్ ఇండియాలోనే అతిపెద్ద దేవాలయం కలదు రాష్ట్రంలోనే గణపవరం గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని గుర్తు చేశారు. ఈ దేవాలయానికి ముఖద్వారాన్ని 10వ తరగతి బ్యాచ్ వాళ్ళము 14 లక్షలు కలెక్ట్ చేసి ఈ ముఖద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈ ద్వారం త్వరగా పూర్తయ్యేందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని గుర్తు చేశారు.

**గ్రామంలో యువత అదే పై చేయి :** విద్యావేత్త సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపించే బల్గూరి స్నేహ దుర్గయ్యను గెలిపించుకోవడానికి మా ప్రయత్నాలు వృథా కాకుండా మాకు సహకరించిన విద్యావంతులకు, మేధావులకు, యువతకు, గ్రామ ప్రజలకు, ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకతీతంగా మాకు సహకరించిన గ్రామ ప్రజలను నిరంతరం గుర్తుంచుకుంటామని వారి యొక్క ఆహాభావాన్ని వ్యక్తపరిచారు.

**గ్రామ సర్పంచ్ స్నేహ దుర్గయ్య :** విద్యావంతురాలుని అయినా నన్ను గ్రామ విద్యావంతులు, మేధావులు, యువత, ప్రజలు, 1992-93 పదవ తరగతి బ్యాచ్ కులమతాలకు అతీతంగా నా గెలుపుకై కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి విద్యను ముందుకు పోతానని అన్నారు. గ్రామంలో విద్య, ఉపాధి, ఆరోగ్యం వైపు ముందుకు అడుగులు వేస్తానని అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## కొల్లూరు సర్పంచ్‌గా సుధారాణి, ఉప సర్పంచ్‌గా గాజుల దశరథ



**ఆలేరు డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనగాం సుధారాణి, సర్పంచ్ గా ఎన్నికయ్యారు. సుధారాణి గతంలో అంగన్వాడి టీచర్ గా పనిచేసి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో అంగన్వాడి టీచర్కు రాజీనామా చేసి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి 79 ఓట్లతో గెలుపొందారు. ఉప సర్పంచ్ గా గాజుల దశరథ వార్డు మెంబర్గా గెలుపొంది ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. దశరథ గతంలో కూడా వార్డ్ మెంబర్ గా గ్రామానికి సేవలు చేశారు. పాల సెంటర్ చైర్మన్ గా పాడి రైతులకు సేవ చేశారు. ఇప్పుడు గ్రామ ఉపసర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్నారు.

## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం

**నాంపల్లి, డిసెంబర్, 15 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో నూతన సర్పంచుల, ఉపసర్పంచ్ ల, వార్డు సభ్యుల అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరై నూతన బీఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ,స్థానిక మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పాల్వాయి స్రవంతి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నక్క రవీందర్, పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమంలో నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్, పలు గ్రామపంచాయతీల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.



## జాతీయ సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు




ప్రజాజ్యోతి డిసెంబర్ 15 నిజామాబాద్ జిల్లా ఈనెల 14 నుండి 18 వరకు దత్తపులియ, నదియా జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న 47వ జాతీయ సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు గూగులోత్ మమత (డిబీ తాండ), అజ్మీర ఇందు (మాదాపూర్ తాండ), సుంకపాక సౌమ్యరాణి (పందిమడుగు) కొమ్ము సృజన (చింమ్రాజ్ పల్లి) %ం% కేతావత్ సోనీ ( మంచిప్ప తాండ) లు ఎంపికై రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జట్టులో 05 మంది జిల్లా క్రీడాకారులు ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర జట్టుని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు.

# సమిష్టిగా కలిసి అభివృద్ధి సాధిద్దాం



ధర్పల్లి: డిసెంబర్ 15/(ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి సర్పంచ్‌గా ఓటమి చెందిన కరక గంగారెడ్డి ప్రజల వెంటే నుంటానని గాంధీ చౌక్ లొ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో కర్క గంగారెడ్డి మాట్లాడుతూ నన్ను ఇంత ఆదరించి 1500 పైచిలుకు ఓట్లు వేసిన ఓటర్లు అందరికీ పాదాభివందనాలు ఆయన అన్నారు. గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు తన విధులు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ అభివృద్ధి ఏమిటో అని ప్రజలకు చూపించాలని అందులో మోసాకాలం ఏమన్నా ఉంటే మేము కూడా మీతో సహకరిస్తామని ఊరు అభివృద్ధి నాకు చివరి కోరిక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్క గంగారెడ్డి మాజీ సర్పంచ్, కోమటి దాసు, జెర్ర మైపాల్ యాదవ్, కరక పెద్ద బాల్రెడ్డి, వార్డ్ మెంబర్ రాజు, తాళ్ల రాము, నరేష్, చిలుక మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ధర్పల్లి ప్రజలకు సేవకుడిగా ఉంటాను

– నూతన సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ (జెసిబి)





ధర్పల్లి: డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) ధర్పల్లి సర్పంచ్ (జెసిబి) చెలిమెల శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నన్ను నమ్మి గెలిపించిన ధర్పల్లి ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఇందులో ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉండి 24 గంటలు మీ సేవలో ఉంటాను ఎమ్మెల్యే సలహాలతో గ్రామ అభివృద్ధిని ముందుకు సాగిస్తానాని ఎలాంటి అవినీతి లేకుండా పనిచేస్తానని మీ ఆశీర్వాదాలు నాకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్చిన బాల్రాజ్, చెలిమెల నర్సయ్య, మనోహర్ రెడ్డి, చేలిమేల చిన్నారెడ్డి, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మణిత్య నాయక్, సురేందర్ గౌడ్, అబ్దుల్ హమీద్, చెలిమెలగంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానానికి

# ముందుకు రావడం అభినందనీయం

– 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ రక్తదానానికి అర్హులే

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గాంధీనగర్ కాలనీకి చెందిన షేక్ ఆరిఫ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేవని పిలుపునివ్వడంతో మొదటిసారి రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్తనిల్వలు లేకపోవడం వలన పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువకులు స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ అర్హులనీ,ఆరోగ్యంగా ఉన్నవారు 65 సంవత్సరాల వరకు రక్తదానం చేయవచ్చని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు 28 రోజుల్లోనే మళ్లీ తిరిగి ఆ రక్తం మన శరీరంలో పునరుత్పత్తి కావడం జరుగుతుందని ఈ విషయం తెలియక చాలామంది రక్తదానం చేస్తే బలహీన పడతామనే అపోహలో ఉన్నారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు రాకుండా ఉండే అవకాశం ఉందని ఎన్నో సర్వేలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమధ్,టెక్నీషియన్లు ప్రమోద్, అరుణ్ లు పాల్గొనడం జరిగింది.

## సామాజిక సేవలో ముందుండే గంగొండ మనెవ్వ కిష్టాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి



బాన్సువాడ ఆర్.సి. డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) బాన్సువాడ నియోజకవర్గంలోని కిష్టాపూర్ గ్రామంలో సామాజిక సేవకు చిరునామాగా నిలిచిన గంగొండ మనెవ్వ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా పేరు చెప్పుకోకుండా, ప్రచారం ఆశించకుండా సహాయం చేయడం ఆయనకు అలవాటు. పేదలు, నిరుపేదలు, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ తన వంతు సేవను నిస్వార్థంగా అందిస్తున్నారు.ప్రత్యర్థులు ఎంత ధనవంతులైనా, వారి ముందు గంగొండ మనెవ్వ ధైర్యంగా, ధీమాగా నిలుస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్నారు. డబ్బు కాదు, సేవే అసలైన బలం అన్న విషయాన్ని తన జీవితం ద్వారా నిరూపిస్తున్నారు.పదవులపై ఎలాంటి ఆశ లేకపోయినా, గ్రామాభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసే వ్యక్తి అవసరమని భావించిన గ్రామస్తుల ప్రోద్బలంతో సర్పంచ్ ఎన్నికల బరిలోకి నిలిచారు. కిష్టాపూర్ గ్రామంలో ఆయనకు ఉన్న ప్రత్యేక గుర్తింపు, ప్రజలతో ఉన్న అనుబంధం ఈ ఎన్నికల్లో ప్రధాన బలంగా మారుతోంది. సామాజిక సేవతో సంపాదించిన విశ్వాసమే తన మూలధనమని చెబుతూ, గ్రామ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని గంగొండ మనెవ్వ పేర్కొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మూతపడ్డ వైన్సులు




కమ్మర్ పల్లి డిసెంబర్ 15,ప్రజా జ్యోతి. మూడో విడిత లో భాగంగా ఈనెల 17న మండలంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు మూతపడ్డాయి. సోమవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు మండలంలో ఉన్న నాలుగు వైన్స్ లను మూసివేసి సీల్ వేశారు. మోర్తాడ్ ఎక్సైజ్ ఎస్ఐ తన సిబ్బందితో మద్యం దుకాణాలను మూయించి సీల్ వేయించారు. ఎన్నికల ముగిసిన అనంతరం 18న తిరిగి వైన్సులు తేర్చుకుంటాయని ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ బారాస

## మండల అధ్యక్షుడిగా గోపు రంజిత్

మాక్లూర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి ) మాక్లూర్ మండల బారాస పార్టీ అధ్యక్షుడిగా గోపు రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



సోమవారం మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా బారాస అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి నూతన మండల అధ్యక్షుడిని ప్రకటించారు. గోపు రంజిత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం పట్ల జీవన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతం చేస్తామన్నారు.

## మున్సిపాలిటీకి కొత్త కమీషనర్



ఆర్మూర్, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మున్సిపల్ కమీషనర్ గా శ్రావణి బాధ్యత లు చేపట్టారు. ఇంచార్జి కమీషనర్ రవి బాబూ, నుండి ఆమె బాధ్యత లు స్వీకరించి పనులను పర్యవేక్షణ చేశారు.ఆర్మూర్ మున్సిపల్ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తానని ముఖ్యంగా శానిటేషన్ శుభ్రతా పై అన్నివార్డుల శాఖల అధికారులతో కలిసి పని చేసి ఆర్మూర్ ను సుందరంగా తిర్చి దిద్దుతాం అని తెలిపారు.అనంతరం ఆమె బాధ్యత తీసుకున్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం



ఇందల్వాయి, డిసెంబర్ 15,( ప్రజా జ్యోతి న్యూస్): ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన లోకాని గంగామని, గంగారం లు నూతన సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన శుభ సందర్భంగా డిచ్పల్లి మహిళా సంఘం మండల అధ్యక్షురాలు ఆరేపల్లి స్వప్న ఘనంగా సన్మానించారు. గత 20 సంవత్సరాల చిరకాల వాంఛ నెరవేరిన సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట నూతన సర్పంచ్

## దుబ్బని శ్రీకాంత్‌కు శాలువాతో ఘన సన్మానం

రాజంపేట డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా దుబ్బని శ్రీకాంత్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ యజమానులు మామిండ్ల చంద్రకళ, మామిండ్ల రాజేందర్, నూతన సర్పంచ్ శ్రీకాంత్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో తమవంత సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని వారు పేర్కొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా పాలనాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్

– జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి

– మూడవ విడత ఎన్నికల నిర్వహణపై

జిల్లా అధికారులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 25. (ప్రజాజ్యోతి) ఈ నెల 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరగనున్న బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోనిబాన్సువాడ, బిచ్కొండ, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్ద కోడపగల్ మండలాలలో చేపట్టవలసిన ఏర్పాట్ల పై జిల్లా పాలనాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ , జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జడ్పీ సీఈఓ, ఆర్డీఓలు, డీఆర్డీఓ, డీఎల్పీఓ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ జనరల్ అబ్జర్వర్ లు మాట్లాడుతూడిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ సక్రమంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలనీ, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలనీ, అలాగే భోజన వసతులు కల్పించాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తిచేయాలన్నారు.పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన అన్ని నివేదికలను నిర్దేశిత సమయంలో, నిర్దేశిత ఫార్మాట్లలో టి–పోల్ యాప్ ద్వారా సబ్మిట్ చేయాలి.అలాగే కౌంటింగ్ కేంద్రాలలో వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ హాల్ కూడా విశాలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు అంశాలపై సూచనలు సలహాలు చేశారు. ఎన్నికల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు.

## ఘనంగా సన్మానం



సదాశివనగర్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం వజ్జపల్లి నూతన సర్పంచ్ రాధాబాయి – శ్యా%శీ%రావు, ఉపసర్పంచ్ నర్సింలు, వార్డు మెంబర్లకు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాత్మండి సంతోష్ పాటిల్ పూల గుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ పాటిల్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు పారదర్శక పాలన అందించేందుకు గ్రామ ప్రజలతో కలిసి పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తీగలు గుంజారు కనెక్షన్ మరిచారు

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 15 బీబీపేట మండల కేంద్రంలో తుజల్పూర్ రోడ్డు ప్రక్కన వైన్ షాపు నుండి ఎస్సీ కాలనీ వరకు స్తంభాలు పాతి వైర్లను గుంజి ఇప్పటికి మూడు నెలలు కావస్తున్నా కనెక్షన్ ఇవ్వలేదని అక్కడ ఉన్న కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కనెక్షన్ ఇవ్వాలని కోరుచున్నారు.



## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సన్మానం

– గౌడ సంఘం రామారెడ్డి



రామారెడ్డి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని నెంబర్ వన్ డిపో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్ కు ఉపసర్పంచ్ హన్మాయాలా నవీన్ కు సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొండాపూర్ నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రంగు రవీందర్ గౌడ్, ఆధ్వర్యంలో గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సన్మాన కార్యక్రమం అనంతరం సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి కృషి చేయడం తన లక్ష్యమని తెలిపారు.గౌడ్ సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లకు సన్మానం



నాగిరెడ్డి పేట్,డి సెంబర్ 15(ప్ర జాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన నూతన సర్పంచులను సోమవారం మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డిలు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి గ్రామా సర్పంచ్ గులపల్లి లక్ష్మినారాయణ ,గోపాల్ పెట్ సర్పంచ్ గా వంశీకృష్ణ గౌడ్, వాడి సర్పంచ్ గా మహేందర్ గెలుపోందంతో శుభాకాంక్షలు తెలిపారు. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.పాలకవర్గ సమిష్టి కృషితో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయిలకు ఘనంగా సన్మానం



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 15 బీబీపేట మండల కేంద్రంలో గల శ్రీ వాసవి క్లబ్ లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయిలకు ఆర్య వైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పూల మాలలతో మరియు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ యాదగిరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని, మౌలిక సదుపాయాలు మెరుగుదలతో పాటు పారదర్శక పాలన అందించేందుకు కుల మతాలకు అతీతంగా గ్రామ ప్రజలతో కలిసి పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ సాద్విక మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధిలో ముందుంటానని ఇట్టి గ్రామాన్ని జిల్లాలోనే అభివృద్ధిలో ఉన్నత గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బా యాదగిరి కార్యదర్శి ఇల్లెందుల ఆంజనేయులు కోశాధికారి శ్రీనివాస్ వాసవి క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి నాగభూషణం కార్యదర్శి ఉప్పల సాయినాథ్ కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం బాశెట్టి నాగేశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు వాసవి క్లబ్ సభ్యులు వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతకే పట్టం

– అంతు చిక్కని ఓటింగ్ తీరు

– ఫలించిన ఏఐ సాంకేతిక ప్రచారం

**సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 15 , (ప్రజాజ్యోతి) :** రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిద్ధిపేట రూరల్ , నారాయణరావుపేట మండలంలోని పలుగ్రామాలు యువతకు ఘన విజయం అందించాయి. అనుభవం, పదవీకాలం అనే పరంపరలను పక్కనపెట్టి, నూతన ఆలోచనలు, అభివృద్ధి దృష్టితో ముందుకు వచ్చిన యువ నాయకత్వానికి ప్రజలు స్పష్టమైన మద్దతు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఓటర్ల తీరు అనేక రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. సీనియర్ నాయకులను సైతం లెక్కచేయకుండా, గతంలో పదవిలో ఉన్న సర్పంచులను పక్కనపెట్టి, కొత్త ముఖాలకు అవకాశమిచ్చారు. ముఖ్యంగా యువత అభ్యర్థులపై ప్రజల్లో ఉన్న విశ్వాసం పోలింగ్ ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది. ఈ ఎన్నికల్లో మరో విశేషం ఏఐ ఆధారిత ప్రచారం ప్రభావవంతంగా పనిచేయడం. డిజిటల్ ప్రచారం, డేటా విశ్లేషణ, సోషల్ మీడియా వ్యూహాల ద్వారా ఓటర్లను చేరువ చేసే విధానం ఫలితాలను ప్రభావితం చేసింది. గ్రామ స్థాయి ఎన్నికల్లో ఆధునిక సాంకేతికత వినియోగం కొత్త దిశను చూపించింది. యువత తమ ఉద్యోగాలు, వ్యక్తిగత బాధ్యతలను పక్కనపెట్టి, సుమారు ఇరవై రోజుల పాటు గ్రామాల్లోనే మకాం వేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ, తక్షణ పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇవ్వడం ద్వారా ఓటర్ల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. అదేవిధంగా, గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన పలువురు అభ్యర్థులు అనూహ్యంగా ఓటమి పాలవడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది. ఇది ప్రజాస్వామ్యంలో ఓటర్ నిర్ణయం ఎంత కీలకమో మరోసారి రుజువు చేసింది.

# పోలింగ్ అధికారుల ర్యాండమైజేషన్ పూర్తి




**సిద్ధిపేట, డిసెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు %-% 2025 ప్రక్రియలో భాగంగా, సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో మూడవ విడతలో అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాల పరిధిలోని 163 గ్రామాలలో గల 1432 వార్డులకు సంబంధించి మొత్తం 1432 పోలింగ్ స్టేషన్లకు గాను ప్రిసైడింగ్ అధికారులు 1718 మంది, అదనపు ప్రిసైడింగ్ అధికారులు 2123 మంది మొత్తం 3841 మంది అధికారులకు స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, పారదర్శకంగా, నిబంధనలకు లోబడి సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ర్యాండమైజేషన్ పూర్తయిన అనంతరం ప్రిసైడింగ్ అధికారులు , అదనపు ప్రిసైడింగ్ అధికారులు కేటాయింపుల తుది జాబితాలను సంబంధిత శాఖలకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే పోలింగ్ ప్రక్రియపై అవసరమైన శిక్షణను కూడా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు హరిత, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈడీఎం ఆనంద్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొమ్మిది మండలాల గ్రామాలకు ప్రభుత్వ సెలవు



**సిద్ధిపేట , డిసెంబర్ 15 , (ప్రజాజ్యోతి) :** మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో నెల 17వ తేదీన జిల్లాలోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, ధూల్మిట్ట, మద్దూర్, చేర్యాల, కొమురవెల్లి, కొండపాక , కుకునూరుపల్లి మండలాల పరిధిలోని గ్రామాలలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సంబంధిత తొమ్మిది మండలాల గ్రామాల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి కె. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా మండలాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఈ నెల 17వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పిలుపునిచ్చారు.

# తుక్కాపూర్ గ్రామాభివృద్ధికి కలిసి నడుద్దాం

– తుక్కాపూర్ గ్రామ నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ రాష్ట సహాయ కార్యదర్శి బొంబాయి వెంకట్



**తొగుట డిసెంబర్ 15,(ప్రజాజ్యోతి):** తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చిక్కుడు (మాస్టి) కళావతి స్వామి ముదిరాజ్ గెలవడం ఎంతో సంతోషకరమని, గ్రామ నూతన పాలకవర్గ సభ్యులతో గ్రామాభివృద్ధికి సమిష్టిగా కలిసి నడుద్దామని ఎమ్మార్పీఎస్ రాష్ట సహాయ కార్యదర్శి బొంబాయి వెంకట్ సూచించారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో తుక్కాపూర్ గ్రామ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మార్పీఎస్ రాష్ట సహాయ కార్యదర్శి బొంబాయి వెంకట్ ఘనంగా సన్మానించారు. అనంతరం బొంబాయి స్వామి మాట్లాడుతూ తుక్కాపూర్ గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఉండి కత్తెర గుర్తుపై పోటీ చేసిన చిక్కుడు కళావతి స్వామిని 586 ఓట్ల మెజారిటీతో గెలిపించడం చాలా సంతోషకరమన్నారు. తాను బలపరచిన సర్పంచ్ అభ్యర్థి గెలుపొందడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామం అభివృద్ధి కోసమే అందరం కలిసినడుస్తామని, చిక్కుడు కళావతి స్వామి విజయానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు (మాస్టి) కళావతి స్వామి ముదిరాజ్ ఉప సర్పంచ్ బోయిని కవిత బాలరాజు,వార్డు మెంబర్ లు బోయిని పద్మ లక్ష్మణ్, గొడుగు శ్రీశైలం, చిక్కుడు రాజు, లింగాల మహేష్, సింధు మహేష్, గోపని రమేష్, మహమ్మద్ మౌలానా గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రచారం.. ప్రలోభాలకు లేచిన తెర





**కొండపాక డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కొండపాక / కుకునూరుపల్లి ఈనెల 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన బహిరంగ ప్రచారం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. కొండపాక, కుకునూరుపల్లి మండలాల పరిధిలోని మొత్తం 29 గ్రామపంచాయతీలకు పోలింగ్ జరగనుండగా, చివరి రోజు ప్రచారం హోరాహోరీగా సాగింది. ప్రచార గడువు ముగియడంతో గ్రామాల్లో రాజకీయ వేడి ఒక్కసారిగా తగ్గినట్టే కనిపించినా, తెర వెనుక మాత్రం మరో దశ మొదలైనట్లు చర్చ సాగుతోంది. బహిరంగ సభలు, ర్యాలీలు ఆగిపోవడంతో ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు ఊపందుకున్నాయని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఇంటింటికీ డబ్బు, నజరాణాలు, ప్రలోభాలు అందించేందుకు కొందరు అభ్యర్థులు, వారి అనుచరులు సిద్ధమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎక్కడైనా ప్రలోభాల పంపిణీపై ఫిర్యాదులు అందితే తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీస్, ఎన్నికల సిబ్బంది గస్తీని మరింత పెంచి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో నేడు నిశ్శబ్ద వాతావరణం నెలకొననుండగా, అసలైన పోరు మాత్రం ఓటరు మనసు దోచుకునే ప్రయత్నాల్లో కొనసాగుతున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. 17న జరిగే పోలింగ్‌లో ఓటర్లు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు పిలుపునిస్తున్నారు.

# మూడవ విడత ఎన్నికలకు సిద్ధం కావాలి

– జూమ్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం




**సిద్ధిపేట, డిసెంబర్ 15 , (ప్రజాజ్యోతి) :** జిల్లాలో మూడవ విడత ఎన్నికల కోసం తొమ్మిది మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడవ విడతలో నిర్వహించనున్న తొమ్మిది మండలాల ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి ఆర్డీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, తహసీల్దార్లు తదితర అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియను సక్రమంగా అమలు చేయడంపై అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మూడవ విడతలో తొమ్మిది మండలాల పరిధిలోని 163 గ్రామపంచాయతీలకు, 1432 వార్డులకు ఎన్నికలు జరగనున్నందున, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలు, వార్డులను మినహాయించి మిగిలిన పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ సెంటర్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. స్టేజ్%-%2 ఆర్వోలు, ప్రిసైడింగ్ అధికారులు , అదనపు ప్రిసైడింగ్ అధికారులు కోసం టేబుళ్లు, కుర్చీలు, మైక్ సిస్టమ్, పోలింగ్ మెటీరియల్ తదితర అంశాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్వోలు, పీఓలు, ఓపీఓలు, పోలీస్, పంచాయతీ, రెవెన్యూ శాఖలకు చెందిన సిబ్బందికి ఒక ప్రణాళిక ప్రకారం బ్రేక్‌ఫాస్ట్, భోజనం, త్రాగునీరు అందించేలా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓలకు ఆదేశించారు. పోలింగ్ రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మాస్టర్ ట్రైనర్ ద్వారా సిబ్బంది సందేహాలకు తక్షణ పరిష్కారాలు చూపాలని తెలిపారు. సరిపడిన బస్సులు, పోలింగ్ సిబ్బంది మరియు పోలింగ్ సామగ్రిని పంపిణీ చేసిన అనంతరం, ఆయా జోనల్ అధికారులు కేటాయించిన రూట్ల ప్రకారం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్లకు సిబ్బంది చేరుకునేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జోనల్ అధికారులు, రూట్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్ సిబ్బందితో నిరంతరం సంప్రదింపులో ఉండాలని ఆదేశించారు. సాయంత్రం పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న వెంటనే ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్ తదితర పోలింగ్ సామగ్రిని సక్రమంగా అమర్చుకోవాలని, అలాగే పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ సిబ్బందికి టిఫిన్, భోజనం సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. డిసెంబర్ 17న ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభించాలని తెలిపారు. మధ్యాహ్నం 1 గంట వరకు ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతాన్ని నివేదించాలని ఆదేశించారు. మధ్యాహ్నం 1 గంటకు ముందు లైన్‌లో ఉన్న ఓటర్లకు టోకెన్లు జారీ చేసి, వారికి మాత్రమే ఓటు హక్కు వినియోగించే అవకాశం ఇవ్వాలని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, పోలింగ్ స్టేషన్లు మరియు కౌంటింగ్ కేంద్రాల్లో ఎవరికీ మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు .ఆయా గ్రామాల్లో సోమవారం బూత్ లెవల్ అధికారులు వంద శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ట్రైనీ డీపీఓ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో దశ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

– ఎన్నికల ఏర్పాట్లపై తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి ప్రత్యేక సమావేశం





**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 15** గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో దశ నిర్వహణలో భాగంగా వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లపై తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సోమవారం ఉమ్మడి మండలాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, అధికారులు%-%సిబ్బంది అందరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ సామగ్రి సకాలంలో పంపిణీ, సిబ్బంది హాజరు, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరగాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆర్డీఓ జయచంద్ర రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### యువతిని గెలిపించుకోండి

# గ్రామ అభివృద్ధి సాధించండి: సర్పంచ్ అభ్యర్థి వేద ప్రియా

– బీసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ అభ్యర్థులు



**సిర్గాపూర్ డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో సిర్గపురం వేద ప్రియా (హన్మంతు) కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించుకుంటే కడ్పల్ గ్రామ అభివృద్ధి సాధిస్తుందని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సిర్గపురం వేద ప్రియా హన్మంతు అన్నారు. సోమవారం నాయకులతో గ్రామస్థులతో కలిసి గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో యువతను చదువుకున్న యువతకు అవకాశం ఇచ్చి సర్పంచిగా ఎన్నుకుంటే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్లే గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుతం చదువుకున్న వారిని సర్పంచ్గా గెలిపిస్తే గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### హద్దు దాటితే ఎవరినైనా

# ఉపేక్షించేది లేదు: ఎస్ఐ మహేష్



**సిర్గాపూర్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలో సోమవారం 15/12/2025 సాయంత్రం 5 గంటల నుండి తేది: 17/12/2025 బుధవారం రాత్రి 12 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువ మంది ఒక చోట గుమి గూడటం గానీ, తిరగటం గానీ నిషేదం పోలింగ్ కు 44 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలి, పోస్టర్స్, గుర్తు కండువాలతో ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, గ్రామంలో ఎవరైనా తాగి న్యూసెన్స్ చేసిన, ఇతరులకు ఇబ్బంది కలిగించిన తాట తీస్తామని, పోలింగ్ రోజు ఎవరైనా తాగి పోలింగ్ బూతులోకి వచ్చిన, న్యూసెన్స్ చేసిన, ఇతరులకు ఇబ్బంది చేస్తే ఎవరైనా ఊరుకునేది లేదు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు.

# గ్రామ అభివృద్ధికి నూతన దిశ

– యువ నేత శ్రీకాంత్ సర్పంచ్‌గా గెలుపు

**జహీరాబాద్, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో యువత ప్రధాన పాత్రలో ముందుకు వచ్చింది. బీజేపీ అభ్యర్థిగా ముందుకు వచ్చిన యువ నాయకుడు కొత్తూరు శ్రీకాంత్ 257 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఘన విజయం గ్రామ రాజకీయాల్లో కొత్త శక్తిని ప్రదర్శిస్తోంది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడు తూ.. ఎల్లవేళలా నేను గ్రామ ప్రజలతో పాటు అందుబాటులో ఉంటు, యువతతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులు, ప్రముఖులు ఆయనను ప్రశంసిస్తూ, యువత రాజకీయాల్లో ముందుకు రావడం ద్వారా గ్రామ అభివృద్ధికి నూతన దిశ లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికలో యువత ప్రధానంగా ముందుండడం, సమగ్ర సేవా లక్ష్యాలతో పనిచేయడం స్థానిక రాజకీయాల్లో కొత్త ధోరణిని చూపించినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. పైడిగుమ్మల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యంగా తీసుకున్నట్టు శ్రీకాంత్ తెలిపారు.



# కార్మిక వ్యతిరేక విధానాల పై ఉధృత పోరాటాలు

– సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

– లేబర్ కోడ్స్‌తో కార్మికులకు బానిస రోజులు

– సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్




**జహీరాబాద్, డిసెంబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉధృత పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తో కార్మికుల స్థితిగతులు బానిసలుగా మార్చ దానికి కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేస్తుందని వీటిని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ అఖిలభారత మహాసభలో జయప్రదం కోరుతూ వాడ వాడల కార్మికుల ఇళ్ల వద్ద పరిశ్రమలు అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణలు నిర్వహించిన సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను పూర్వపు బానిస వ్యవస్థలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని వీటిని కార్మికుల ప్రజలు వ్యతిరేకించితిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ నగరంలో జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ మహా సభలలో దేశవ్యాప్తంగా వచ్చే ప్రతినిధులు, నాయకులు రాబోయే మూడు సంవత్సరా లకు పోరాట కార్యక్రమాన్ని నిర్దేశించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. వివిధ పరిశ్రమల్లో, ఇండ్ల వద్ద జరిగిన కార్యక్రమాల్లో యూనియన్ల ప్రధాన కార్యదర్శులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, వంశీ, భాగేశ్వర్, కిరణ్, బాలు, కుమార్, చంటి, రాణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### ఆయుత చండీ మహాయాగానికి

# డిఎస్పి నరేందర్ గౌడ్‌కి ఆహ్వానం




**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 15** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటపురం గ్రామంలో శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఆయుత చండీ మహాయాగం నిర్వహించనున్నారు. ఆలయ వ్యవస్థాపకులు, దేవి ఉపాసకులు, సహస్రాధిక చండీయాగ నిర్వహణలో అనుభవం కలిగిన శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ నేతృత్వంలో ఈ మహాయాగం డిసెంబర్ 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరగనుంది. ఈ సందర్భంగా మహాయాగానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ కు నిర్వాహకులు సాయిరాం శర్మ ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా సాగేలా భద్రతా ఏర్పాట్లు, ప్రజల సహకారం ఎంతో అవసరమని నిర్వాహకులు తెలిపారు. మహాయాగం సందర్భంగా చండీ హోమాలు, ప్రత్యేక పూజలు, దేవి ఉపాసనలు నిర్వహించబడతాయని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ మహాయాగం ద్వారా లోక కళ్యాణం, శాంతి, సమృద్ధి చేకూరాలని వారు ఆకాంక్షించారు.

# అభివృద్ధికి పట్టాంకట్టారనడం కాంగ్రెస్ నాయకుల అవివేకం

## ప్రభుత్వం కోడంగల్‌ను అభివృద్ధి చేయకుండా వివక్ష చూపుతుంది



**కొడంగల్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** స్వచ్ఛందంగా బంద్ పాటిస్తే భయభ్రాంతులకు గురి చేయడం సరికాద. కొడంగల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కాంగ్రెస్ నాయకులు అనడం అవివేకమని కోడంగల్ మండలంలో ఎటువంటి అభివృద్ధి చేశారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని కేడీపీ జేఏసీ కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, పవన్ కుమార్ లు అన్నారు, సోమవారం కొడంగల్ లోని కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ కేంద్రంలోనే అభివృద్ధి చేయకుండా కాలయాపన చేస్తూ ఎటువంటి అభివృద్ధి చేయకుండా కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టారని చెప్పడం సిగ్గుచేటు అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కేడీపీ జేఏసీ జోక్యం చేసుకోలేదని స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరిగే ఎన్నికలని విషయం తెలవని వారు కూడా రాజకీయాలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు, కోడంగల్ అభివృద్ధి జరగాలని కేడిపి జేఏసీ పనిచేస్తుంది తప్ప కేడీపీ జేఏసీ రాజకీయ పార్టీ కాదని ప్రజా ప్రతినిధిగా అభ్యర్థులను నిలబెట్టలేదన్నారు, కాంగ్రెస్ నాయకులు అభివృద్ధికి ఆటకంగా మారారని కోడంగల్ చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలిపోతా రన్నారు, కొడంగల్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని చెప్తున్న నాయకులు కొడంగల్ లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తే కోడంగల్ లో తిరుగుతూ ఫోన్లు చేసి దుకాణాలను తెరిపించింది ఎందుకో గుర్తు చేసుకోవాలన్నారు, కోడంగల్ ప్రజలు అభివృద్ధి జరగడంలే దని స్వచ్ఛందంగా బంధ్ చేశారని విషయం కోడంగల్ ప్రజలం దరికీ తెలుసు అన్నారు, కేడీపీ జేఏసీ అభివృద్ధి వ్యతిరేకులపైనే పోరాటం చేస్తుందని ఆరోపించారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు తరలిస్తే అడగని నాయకులు, వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తే వ్యాపారస్తుల దగ్గరికి వెళ్లి ఎందుకు దుకాణాలు తెరిపించారన్నారు, అభివృద్ధి గురించి మాట్లాడిన వాళ్లు అభివృద్ధి జరగాలని పోరాటం చేస్తుంటే వారికి వ్యతిరేకంగా కోడంగల్ కాంగ్రెస్ నాయకులు కొంతమంది అభివృద్ధి వ్యతిరేకులుగా మారారన్నారు, వ్యాపారస్తులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ప్రజలు తిరుగుబాటు చేసింది మరిచిపోయి అభివృద్ధికి పట్టం కట్టారు అనడం అవివేకమన్నారు, వ్యాపారస్తులు దుకాణ సముదాయాలను తెరవకపోతే దుకాణాలపై రైడ్ చేయిస్తామని భయభ్రాంతులకు గురి చేశారన్నారు, కోడంగల్ లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తే కాంగ్రెస్ నాయకులపై ప్రజలు తిరుగుబాటు చేయడం దేనికి నిదర్శనము ఆలోచించుకోవాలి, ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు వైఖరి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో రాళ్లతో కొట్టి రోజులు వస్తాయన్నారు, అప్పాయి పల్లి లో నిర్మించేది అగ్రికల్చర్ కళాశాలనా? అగ్రికల్చర్ యూనివర్సిటా అనే విషయం చదువుకొని కొంతమంది కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదన్నారు, చదువుకోనోలు కూడా చదువుల గురించి మాట్లాడడంవల్ల ప్రజలకు అర్థం కాక అయోమయానికి గురవుతున్నారన్నారు, అభివృద్ధి జరిగిందని చెప్తున్నా నాయకులు కొడంగల్ మండలంలో ఎటువంటి అభివృద్ధి చేశారో కోడంగల్ చౌరస్తాకు బహిరంగ చర్చకు రావాలన్నారు, వచ్చిన మెడికల్ కళాశాల, సమీకృత గురుకులం తరలిస్తుంటే అభివృద్ధి జరుగుతుందని అనడం కొంతమంది కాంగ్రెస్ నాయకులకు కనులు కనిపించడం లేదని ఆరోపించారు, ఇప్పటికైనా పార్టీని పక్కన పెట్టి కోడంగల్ అభివృద్ధికి కలిసి వస్తే మంచిగా ఉంటుందన్నారు, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కోడంగల్ ప్రజలు సహకరించని వారిని దూరం పెడతారన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు ప్రజలు మరోవైపు ఉండి పోటీపడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు,కేడిపి జేఏసీ రెండుసార్లు బంద్ కు పిలుపునిస్తే ప్రజలు స్వచ్ఛందంగా బందు పాటించి విజయం సాధించారని మరో మారు మున్సిపల్, జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల పై ప్రజలు విజయం సాధించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ నాయకులు మాసాని వెంకటయ్య, అన్నారం వెంకటేష్ రవీంద్ర చారి, రావులపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 15(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సర్వేనెంబర్ 329/2-329/10 లో గల 130 ఎకరాల పట్టాభూమి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో అంటే 2016 వ సంవత్సరం నుండి ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారు.ఈ విస్తీర్ణంలో ఉన్న భూమి 1975 లో శాలివాహన బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మహాదేవపురం కాలనీ లేఔట్ గా అప్పటి గ్రామ పంచాయతీ తీర్మానంలో ఆమోదం పొందడం జరిగింది.అలాగే అప్పటి రేవన్యూ అధికారులు 1967 సంవత్సరం నుండి అందజేసిన పహాని కాపీలు మరియు రేవన్యూ సంబంధిత పత్రాలతో న్యాయస్థానం హైకోర్టును సంప్రదించారు అనంతరం మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ కాలనీ యజమానులకు అనుకూలంగా హైకోర్టు న్యాయస్థానం తీర్పునిస్తూ రిజిస్ట్రేషన్ మరియు పర్మిషన్లకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతూ వచ్చింది. కానీ ప్రతి ప్లాట్ యజమాని వారి యొక్క అవసరం నిమిత్తం ప్లాట్ క్రయ విక్రయాల కోసం అలాగే ఇంటి పర్మిషన్ కోసం న్యాయస్థానాన్ని సంప్రదించడం అనేది చాలా వ్యయ ప్రయాసాలతో పాటు అధిక సమయం పట్టడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందాని ఈరోజు ఉదయం మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి వారి సమస్యలను తెలియజేసిన వెంటనే సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులతో కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్ళి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి వినతిపత్రం అందజేసి త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరడమైనది..అనంతరం జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో పర్యవేక్షింపజేసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, ప్రసాద్ దుగ్గాల, రామచంద్రారెడ్డి, రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, ప్లాట్ యజమానులు మరియు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తో తదితరులు పాల్గొన్నారు.


## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 15(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ యూత్ కాంగ్రెస్ నాయకులు హరివర్ధన్ స్వామి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి స్వామి అయ్యప్ప స్వామి దీక్ష 41 రోజులు పూర్తి చేసుకొని శబరిమాల సన్నిధానానికి వెళ్తున్నా సందర్భంగా నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి (గోపాల్) పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్ పెట్ ప్రకాష్ రావు, గురువా రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం

: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి భూదేవి హిల్స్ ఏ బ్లాక్ వద్ద గల భూగర్భ డ్రైనేజ్ సమస్యపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జగద్గిరిగుట్ట డివిజన్ తో పాటు అన్నీ ప్రాంతాలలో గత పన్నండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు త్రివేణి, సంక్షేమ సంఘం సభ్యులు అరుణ్ రెడ్డి, కనకరాజు, ఆస్మా, మహేశ్వరి, అక్బర్, అనిత, అనుమమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం చౌరస్తాలో నాలుగు నెలలుగా అర్ధాంతరంగా ఆగిన సిమెంట్ కాలువ - రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు







**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** రోడ్డు మధ్య సిమెంట్ కాలువ ఎప్పుడు పూర్తయితుందో అర్థం కాదు సూరారం చౌరస్తాలో హెచ్, న్,హోటల్ ఎదురుగా నాలుగు నెలల క్రితం ప్రారంభించిన సిమెంట్ కాలువ పూర్తి కాలేదు, 75% శాతం పూర్తి చేసి వదిలేయడంతో రాకపోకలకు చాలా ఇబ్బంది,సాయంత్రం ఉదయం వాహనాలు వెళ్లాలంటే భయపడుతున్నారు అందులో పడి దెబ్బలు కూడా తగిన సందర్భాలు ఉన్నాయి కావున అది పూర్తి చేసినట్లయితే విద్యార్థులకు ఉద్యోగులకు మరియు పోలీసులకు కూడా పని తగ్గుతుందని దీనివల్ల రవాణా వాహనాలు వెళ్లడానికి గంటల తరబడి ఈ చౌరస్తాలో వేట్ చేయడం వల్ల చాలా సమయం వృధా అవుతుందని, ఈ నిర్మాణం ఆగిపోవడంతో ద్విచక్ర వాహనాలు పడి గాయాలు కూడా జరుగుతున్నాయని త్వరగా పూర్తిచేయాలని ఈ నెల ఆఖరిలోపు పూర్తి చేయనిచో మట్టితో పూడ్చి వాహనాలు వెళ్ళే విధంగా చేస్తామని, డివై కమిషన్ కు, చెప్పడము జరిగినది.

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజుల రామారావులో గల భవాని నగర్ లో శ్రీనివాస్ గారు ఏర్పాటు చేసినటువంటి శ్రమి సెమీ క్రిస్మస్ వేడుకలలోపున్నారెడ్డి ఈ కార్యక్రమం లో భవాని నగర్ ప్రెసిడెంట్ అధ్యక్షులు గోపాలకృష్ణ మరియు వారి కమిటీ మెంబర్స్ , కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.

## పచ్చదనాన్ని కాపాడుకోవాలి



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుందిగల్ 2%ఔచ% సముదాయంలో మొదటి బ్లాక్ లబ్ధిదారులు నిర్వహించిన మొక్కలు నాటే జఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ,మరియు ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనాన్ని కాపాడుతూ పెంపొందించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో దొంతి మహేష్ ముదిరాజ్. సాదూయాదవ్. సల్మాన్ రాజ్ మరియు 1వ బ్లాక్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు , కమిటీ సభ్యులు సతీష్ తదితరులు, అలాగే మహిళలు %ఇ 2ఔచ% లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## రాజ బహుదూర్ వెంకటరామారెడ్డి భావితరాలకు ఆదర్శం...

– ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.





**బాలాపూర్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** సబ్బండ కులాలకు అనేక రకాల విధాలుగా చేయూతనిచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి రాజ బహదూర్ వెంకటరామారెడ్డి అనీ మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్లెలగూడ రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చందన చెరువు కట్టపై స్థాపించిన రాజ బహుదూర్ వెంకటరామారెడ్డి విగ్రహాన్ని టియుఎఫ్ఐడి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ బహుదూర్ వెంకటరామారెడ్డి వనపర్తి జిల్లా రాయిని పేట కు చెందిన పాశం భారతమ్మ ,కేశవరెడ్డి దంపతులకు 1869 ఆగస్టు 22న జన్మించాడు. రాయన్ పేట వనపర్తి లో విద్యాభ్యాసం అభ్యసించిన ఆయన నిజాం ప్రభుత్వంలో పోలీసుల ఉద్యోగం సాధించి. పోలీస్ స్థాయి నుండి కమిషనర్ గా ఎదిగి నిజాం రాజులకి నమ్మిన బంటుగా సేవలందిచారు. మొదట ఆయనను ఎనిమిది గ్రామాలకు మక్తెదారుడుగా నిజం ప్రభుత్వం నియమించింది. ఆయన సేవలను గ్రహించిన నిజాం రాజు ఆయనకు రాజ బహుదూర్ అనే బిరుదును ప్రకటించాడు. అప్పటినుండి ఆయన రాజ బహదూర్ వెంకట రామారెడ్డి గా పిలవబడుతున్నాడు. అనంతరం హైదరాబాద్ నిజాం రాజు ఆయనను సహాయ కొత్వాల్ గా నియమించుకున్నారు. కొంతకాలం తర్వాత నిజాం రాజు మరణించడంతో, నిజం ప్రభుత్వానికి 13వ రాజు కొత్వాలు గా ఆయన నియమితులైనారు. హిందూ సంస్థనా మొదటి కొత్వాలు గా కూడా ఆయనే చరిత్రలో నిలిచిపోయారు.14 సంవత్సరాల పాటు కొత్వాల్ గా ప్రభుత్వం నడిపించిన ఆయన కులాలకు,మతాలకు అతీతంగా ఉచిత హాస్టల్స్ ఉచిత విద్యాలయను స్థాపించి సంఘసేవకునిగా చెరగని ముద్ర వేసుకున్నాడు. అనేక రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి హార్దిక అభివృద్ధికి దోహదపడ్డ ఆదర్శవంతమైన నాయకుడిగా పేరుగాంచాడు.ఆయన సేవలు,గొప్పతనం మన అందరికీ ఆదర్శం. ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశాయలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని కోరుకుంటూ ఆయనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాలగూడ రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి జంగారెడ్డి, కొత్త జై సింహ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చపిడి జంగారెడ్డి రెడ్డి సంఘ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లెల్ల దామోదర్ రెడ్డి, అర్కల కాశీనాథ్ రెడ్డి, బెడదల సురేందర్ రెడ్డి, పోరెడ్డి సుధాకర్ రెడ్డి, నంద్యాల ప్రభాకర్ రెడ్డి, రోమల శేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఆశయాన్న నెరవేరుస్తాం

– గుంతబాపల్లి సర్పంచ్ ఈడ్గి సరిత – ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ పటేల్





**తాండూరు డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** గ్రామ ప్రజల ఆశయాన్ని నెరవేరుస్తామని తాండూర్ మండలం గుంత బాస్పల్లి గ్రామ సర్పంచ్ ఈడ్గి సరిత, ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ పటేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పై నమ్మకం ఉంచి గుంతబాస్పలి గ్రామ పంచాయతీకి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకొని మాపైన బాధ్యత పెంచారని గుర్తు చేశారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజల ఆశయాన్ని నెరవేరుస్తామన్నారు. ఈనెల 11న జరిగిన ఎన్నికలలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా ఎన్నుకోవడం కోసం మీ అమూల్యమైన ఓటుతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అంటూ తెలిపారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామ అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పాటు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామని చెప్పారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు, గేదే మృతి

– ప్రభుత్వం ఆదుకోవాలి పాడి రైతు స్వామి దాస్



**తాండూరు డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఆవు, ఓ పాడిగేదె మృతి చెందిన సంఘటన సోమవారం రోజు అంతారం గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో చోటు చేసుకుంది. స్థానికులు,రైతు పెండ స్వామిదాస్ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా మేత కోసం తీసుకెళ్లిన ఆవు, పాడి గేదే, మేత మేస్తుండగా పంట కోసం రక్షణగా అమర్చిన తీగలకు విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదవశత్తు ఆ తీగలకు తగిలిన ఆవు, పాడి గేదె విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. దీంతో ఆ రైతుకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తనకు జీవనోపాధిగా ఉన్న ఆవు, పాడి గేదె మృతి చెందడంతో తాను ఆర్థికంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తపరిచారు .

## అఖిల భారత మహాసభలు విజయ వంతం చేద్దాం

– డిసెంబర్ 31 నుంచి జనవరి 4వరకు 18వ అఖిల భారత మహాసభలు

– సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్





**తాండూరు డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** ఈ నెల డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో జరిగే అఖిలభారత మహాసభలను విజంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు విశాఖపట్నంలో జరిగే అఖిల భారత 18వ మహాసభలకు భారీగా తరలి వెళ్లి విజయవంతం చేద్దామన్నారు. తాండూరు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సిఐటియు కార్మిక సంఘం జెండా ను ఆవిష్కరించామని చెప్పారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రూ 26వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలలో ప్రత్యేక ఎజెండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కే రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ప్రకాష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## నూతనంగా ఎన్నికైన అప్పాయిపల్లి సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్యను సన్మానించిన కేడిపి జేఏసీ నాయకులు



**కొడంగల్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** ఈనెల 14న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన బొడ్రాయి వెంకటయ్యను పార్టీలకు అతీతంగా గెలిపించిన సందర్భంగా వారిని సన్మానించి పార్టీలకు,కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ కో కన్వీనర్స్ గంటి సురేష్ కుమార్,ఎరన్ పల్లి శ్రీనివాస్, యు. రమేష్ బాబు,ఎస్ఎం గౌసన్, మాసాని వెంకటయ్య,రవీందర్ చారి,వెంకటేష్, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా...

– మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి విస్తృత ప్రచారం







**పరిగి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కన్మన్ కాల్వ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొడ్డికాడి శ్రీలక్ష్మి కి మద్దతుగా ప్రచారంలో పాల్గొని, ప్రజల ఆశీస్సులతో ఆమె విజయం ఖాయమని అన్నారు. అలాగే భజ్జనాయక్ తండాలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విశ్లావత్ శోభ రమేష్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పుట్టపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్య గెలుపు ఖాయమని అన్నారు. కొప్పుల మహేష్ రెడ్డి, భారీ మెజారిటీతో అంజిలయ్య ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు. అదేవిధంగా బండేవెల్కిచెర్ల గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన మందువాద జ్యోతిలక్ష్మికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించారు.

## నూతన సర్పంచులకు సన్మానం

కథలాపూర్, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): కథలాపూర్, పోసానిపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు, వార్డు సభ్యులను తోటి స్నేహితులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోసానిపేట సర్పంచ్ ఆకుల సుజాత రాజేందర్, కథలాపూర్



వార్డు సభ్యుడు కల్లెడ రాజశేఖర్ లను మిత్ర బృందం పూలమాలలతో సత్కరించి స్వీట్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ముఖ్యంగా ప్రజలు, నాయకులు, యువజన సంఘాల నాయకులు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగ ప్రభాకర్, జేడీ నర్సయ్య, కోమటి శ్రీనివాస్, అల్లే గోపాల్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో ప్రభుత్వ విప్

కథలాపూర్, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం పెగ్గెర్ల గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. గురుస్వాముల ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నానని తెలిపారు. పడిపూజ సందర్భంగా భక్తిపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల,డిసెంబర్ 15 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఉ



ద్యమంలో,రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్ లోపల బయట కీలక పాత్ర పోషించిన పోరాట నాయకుడు మధు యాష్కి గౌడ్ అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచును సన్మానించిన మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట్ గ్రామ సర్పంచ్ గా దావ తిరుపతి గెలుపొందిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిశారు.సర్పంచ్ తిరుపతి కి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మంచి మెజార్టీతో గెలిచావని గ్రామాభివృద్ధిలోముందు ఉండాలని మాట్లాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు పునుగోటి రంగారావు (ఈనాడు ),పొలాస. నందయ్య, బీరంరాజేష్,మహేష్ గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం

### పీసీసీ ప్రచార కమిటీ సారధి చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మధు యాష్కీ గౌడ్ శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి ప్రచార కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ను బలోపేతం చేయడంలో మధుయాష్ కి గౌడ్ కీలకపాత్ర పోషించారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా పార్లమెంటులో తెలంగాణ అంశాన్ని చర్చకు లేవనెత్తి తెలంగాణ



ఆవశ్యకతను చాటి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకీకృతం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వివిధ పార్టీలను ఒప్పించడంతో పాటు సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను

# భారత స్వాతంత్ర పోరాటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకపాత్ర

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు.

జగిత్యాల టౌన్,డిసెంబర్ 15,ప్రజాజ్యోతి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణ



కొత్త బస్టాండ్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించాడని, స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధాని హెూం మంత్రిగా కూడా పనిచేశాడని, 560 కి పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ సమైక్యతకు కృషి చేశాడని నిజాం నిరంకుశ పరిపాలన నుండి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కూడా కల్పించాడని అతని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధనకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, చిట్లా గంగాధర్ బా.సు.స. కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు కొత్తకొండ బాలన్న అనుమల భుజంగం వేముల శంకర్ రాయికల్ రామచంద్రం ఆర్ఎస్ఎస్ వీరన్న ఎడమల వెంకట్ రెడ్డి కె ఆర్ కృష్ణ చిలుక రాజన్న బొందుకూరి శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

కోరుట్ల, డిసెంబర్ 15 ప్రజాజ్యోతి శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్,దీపారాణి దంపతుల కుమారుడు జిల్లా యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చలికాలంలో పేదలకు సహాయం చేయడం గొప్ప సేవ అని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో యశ్వంత్ తల్లిదండ్రులతో పాటు పద్మశాలి సంఘ నాయకులు గడ్డం మధు, 32వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ పాల్గొన్నారు.అలాగే ఆలయ కమిటీ




డైరెక్టర్లు అడెపు నరేష్, అందె సురేష్, రుద్ర సురేష్, దైవశెట్టిలు అల్లె లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# పేదోడికి జైలు . . కోట్ల దోపిడీదారులకు ఊర్లో స్వేచ్ఛేనా?

### 8.50 కోట్ల ఎఫ్‌సీఐ బియ్యం దోపిడీపై ప్రభుత్వంపై ఊట్ల శ్రీను విమర్శ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 15: పేదవాడు ఆకలి కోసం చిన్న తప్పు చేస్తే జైలుకే పంపించే ప్రభుత్వం, కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని దోచుకున్న ధనవంతులను మాత్రం చట్టానికి



అతీతులుగా చూస్తుందా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా ప్రజా పాలన? అంటూ మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ప్రభుత్వ వ్యవస్థపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆయన, మంథని మండలం కూచ్రాజుపల్లి గ్రామ శివారులోని శ్రీ వెంకట సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల ద్వారా ఎఫ్‌సీఐకి చెందిన సిఎంఆర్ బియ్యాన్ని ఉద్దేశపూర్వకంగా దోపిడీ చేసిన భారీ అవినీతి వ్యవహారాన్ని అధికారుల ముందు ఉంచారు. శ్రీ వెంకట సాయి ఇండస్ట్రీస్ యజమానులైన చెల్కల అశోక్ కుమార్, బోడ సంపత్ రెడ్డి, చెల్కల స్వర్ణలత, బోడ సరోజనలు కలిసి పేద ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని సుమారు రూ.8 కోట్ల 50 లక్షలు (అక్షరాల ఎనిమిది కోట్ల యాభై లక్షలు) పైచిలుకు అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. ఇంత భారీ దోపిడీ బయటపడినా ఇప్పటివరకు ఒక్కరిపై కూడా కఠిన చర్యలు తీసుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. "పేదోడు బియ్యం సంచి మోస్తే కేసు%ొ% కోట్ల బియ్యం మింగితే పదవులు, పలుకుబడి. ఇది చట్టమా? లేక ధనికులకు మాత్రమే వర్తించే ప్రత్యేక న్యాయమా?" అంటూ ఊట్ల శ్రీను అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎంత మొత్తం రికవరీ చేశారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన జిల్లా కలెక్టర్, దోపిడీ ఆరోపణలపై తక్షణ విచారణ చేపట్టి, సంబంధిత శాఖల ద్వారా చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఊట్ల శ్రీను తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు గారి73వ వర్ధంతి.

వేములవాడ,డిసెంబర్, 15: ప్రజాజ్యోతి స్వతంత్ర సమరయోధుడు, గాందేయవాది, అప్పటి మద్రస్ ఉమ్మడి రాష్ట్రము నుండి తెలుగు మాట్లాడు వారికోసం తెలుగు రాష్ట్రము కావాలి అని 1952లో 52రోజులు నిరాహార దీక్ష చేసి మరణంచెంద రు దానిపాలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పాటు జరిగింది పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణం లోని ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహం కు పూలమాలలు వేచి ఘనంగా నివాళులు అర్పంచ్చినారు. ఇట్టి కార్యక్రమం లో పట్టణం ఆర్య వైశ్య సంఘము



అధ్యక్షులు సిద్ధం శెట్టి. వేణు, సెక్రటరీ, కటకం శ్రీను కొమ్మ నటరాజ్, బిల్డింగ్ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్, నగుబోతు రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చీకోటి నాగరాజు, దైత కుమార్ ఆర్యవైశ్య నిత్యన్న సత్రం అధ్యక్షులు తాటికొండ పవన్, పట్టణ మాజీ అధ్యక్షులు రేణికింది అశోక్ వార్డ్ ఆర్యవైశ్య అబ్యూదయ సంఘము ల అధ్యక్షులు మరియు సెక్రటరీ లు రైసమిల్ ఓనర్స్, పట్టణం %తీఎజూ% సెక్రటరీ వెంకటేశం పైడి కృష్ణ కిరాణవర్తకం సంఘము పెద్దలు కులం సంఘము నాయకులు పాలుగోన్నారు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

జమ్మికుంట, డిసెంబర్15 ( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలంలో సోమవారం సాయంత్రం 5 గంటలతో మూడో విడత ఎన్నికల ప్రచారానికి అనుమతి పూర్తయిందని ఇల్లందకుంట తహశీల్దార్ రాజమల్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు



17న జరిగే సర్పంచ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. ఆ తరువాత గ్రామాల్లో 144 సెక్షన్ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఎక్కడ గుంపులు గుంపులుగా ఉ ఒడకూడని సూచించారు. 48గంటల పాటు మద్యం షాపులు బంద్ చేయాలని తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు..

## ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరం

సుల్తానాబాద్,డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి): స్కూల్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎట్ టేక్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు' కార్యక్రమంలో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. సోమవారం పాఠశాల వేదికగా ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా



సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో పాఠశాల ముందుకు సాగుతోందని తెలిపారు. ఉ పాధ్యాయుల అంకితభావం, ప్రిన్సిపల్ కృష్ణప్రియ నాయకత్వం,విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ అవార్డు లభించిందన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పి, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డు పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి

**వేలాదిగా విశాఖ ర్యాలీకి తరలిరావాలి:**

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 15: సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. మహాసభల పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో ఆయన సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ, పోరాటాల సారథి, ఐక్య ఉద్యమాల వారధి అయిన సిఐటియు జాతీయ 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని తెలిపారు. శ్రమ దోపిడీ లేని సమసమాజ నిర్మాణం కోసం, కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా నిరంతరం పోరాడుతున్న ఏకైక సంస్థ సిఐటియు అని పేర్కొన్నారు. నేడు కార్మిక వర్గం అనేక సవాళ్లను



ఎదుర్కొంటోందని, ఈ సవాళ్లను అధిగమిస్తూ కార్మిక ఐక్యత కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే విధానాలు అమలు అవుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. శ్రమశక్తి నీతి%–%2025 పేరుతో ఆధునిక సమాజాన్ని ఆటవిక సమాజంగా మార్చే దుర్మార్గపు విధానాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను పరాధీనంలోకి నెట్టడంతో పాటు, రిజర్వేషన్లను ప్రశ్నార్థకం చేస్తూ, పేద ప్రజలకు అందుతున్న సబ్సిడీలు, సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలను



విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందని పేర్కొంటూ, జనవరి 4న విశాఖపట్నంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి వేలాదిమంది తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి, నాయకులు సావనపల్లి వెంకటస్వామి, మహంకాళి సురేష్, కుక్క అన్వేష్, రాజేందర్, బండి శంకర్, రవి, సలిగంటి పద్మ, గుండేటి లక్ష్మి, ప్రమీల, తార, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి
- నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్రవ్యాప్త పోరాటం
- సమస్యల సాధన కోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం
- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య
- టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా సంతోష్ చక్రవర్తి ఎన్నిక




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా,మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్,బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని,అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని,జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు. భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్,పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్,అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి.సంతోష్ చక్రవర్తి,కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్,మందడపు మనోహర్,వేల్పుల నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్,మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన జర్నలిస్టులకు కూడా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ, మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని,అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని, జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని, అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.

## కత్తెర గుర్తుపై ఓటెయ్యండి బొమ్మారెడ్డిని గెలిపించండి డాక్టర్ మట్టా

- అఖిలపక్షాల ఆదరణలు ఉన్నాయి గెలిపే లక్ష్యం
- చెరుకుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం మట్టా





**సత్తుపల్లి డిసెంబర్15(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చెరుకుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నామినేషన్ వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, అధిష్టానం,ఎంఎల్ పార్టీ, తెలుగుదేశం,సిపిఎం, సిపిఐ, అన్ని పార్టీల ఐక్యతతో ఆయనను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు జరిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా మాట్లాడుతూ అభివృద్ధి చేసే వారికి ఆదరణ ఇద్దాం, అభివృద్ధి కి పట్టం కట్టాలని అన్ని పార్టీలు ఏకమై ఆయనను సర్పంచ్ అభ్యర్థిగా ఎంచుకున్నామని, గత పాలనలో అనేక పర్యాయాలు వారి మాతృమూర్తి, విజయకుమార్ రెడ్డి సర్పంచులుగా చేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధిలో ముందు ఉంచారని, స్వార్థం లేని నాయకుడిని,సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, పరిపాలన చేసిన అనుభవం వారికి ఎంతగానో ఉందని, చెరుకుపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరూ కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించి, గ్రామ అభివృద్ధికి అందరు సహాయ సహకారాలు కావాలని ఆయన కోరారు. ఒక వ్యక్తిగా ఎన్నో పదవులు చేశారని, మంచి వ్యక్తి కాబట్టే అనేక పదవులు ఇచ్చారని, గ్రామ ప్రజలకు,అభివృద్ధికి ఎటువంటి ఇబ్బంది ఉండదని, అతనిని మేమందరం కలిసి ఎంచుకున్నామని తెలియజేశారు. పంచాయతీలోని ప్రతి ఒక్కరిని సలహా తీసుకొని అభివృద్ధిలో ముందు ఉంటామని, అందరూ ఆశయాలు మేరకు ఏమి చేయాలి అనేది ఒక నిర్ణయం మీదే ఉంటుందని, అభివృద్ధి చేసే వారిని ఆదరించి గెలిపించాలని కోరారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పాలన ఏర్పడిన తక్కువ కాలంలోనే నిరుపేదల అభివృద్ధి కి ఎంత దోహదం చేసిందని,ఉచిత కరెంట్, ఉచిత ప్రయాణం,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,500 రూపాయలకే గ్యాస్ వంటి అద్భుతమైన పథకాలను తీసుకొచ్చి, నిరుపేదల అభివృద్ధికి దోహదపడ్డది అని,మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి తిరుగు లేదని ఆయన తెలియజేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## ఉంగరం గుర్తుపై ఓటు వేయండి బొడ్డు రోజాలక్ష్మి

- గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాను - బుగ్గపాడు సర్పంచ్ బరిలో బిఆర్ఎస్ అభ్యర్థి బొడ్డు







**సత్తుపల్లి డిసెంబర్15(ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బుగ్గపాడు గ్రామపంచా యతీకి బొడ్డు శివబాబు సతీమణి రోజాలక్ష్మి బరిలో ఉన్నారు. సోమవారం గడపగడపకు తిరుగుతూ, ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ,ఉంగరం గుర్తుపై ఓటేయండి, బుగ్గపాడును అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తాను, అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే ఎంతగానో అభివృద్ధి చేశామని, ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపిస్తే, ఇంకా మంచి అభివృద్ధి పథంలో నడిపించడానికి మా కుటుంబం, గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తామని అభ్యర్థులను వేడుకొన్నారు. గత కాలంలో పాఠశాలను కార్పొరేట్ పాఠశాలగా తీర్చిన ఘనత బి.ఆర్.ఎస్ టైం లో మనకే దక్కిందని. సిసి రోడ్లు, అభివృద్ధి పనులు, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ అని, పల్లె ప్రకృతి వనాలు,కళ్యాణ్ లక్ష్మి వంటి బృహత్తర పథకాలతో ప్రజలకు మంచి సేవ చేసిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధి చేసే వారిని ఆదరించండి,ఇంకా అభివృద్ధికి తోడ్పడండి గ్రామంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా సుపరి పాలన అందిస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచి, ఉత్తమ గ్రామపంచాయతీ దిశగా బాటలు వేస్తానని, ఓటరు మహానుభావులకు తెలియజేశారు. ఓటు వేసే ముందు అభివృద్ధి చేసే వ్యక్తి ఎవరు,ఎవరి వలన గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది ఆలోచించి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసే వారిని ఎన్నుకోవాలని ఇది మన బాధ్యత అని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ మొత్తం తిరుగుతూ, గుర్తులను చూపిస్తూ, అందర్నీ పరిచయం చేసుకుంటూ,ప్రచారం చేశారు. ఓటు వేసే ముందు ఆలోచించి,అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని, గ్రామ పంచాయతీకి మొదటి వ్యక్తి సర్పంచ్ అని, ఒక్క ఓటు తో గ్రామ అభివృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులకు వేడుకొన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయం కాంగ్రెస్ వైపే ఎమ్మెల్యే రాగమయి

- అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపుకు బాటలు - స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే







**సత్తుపల్లి డిసెంబర్15(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బుధవారం జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం గంగారం, కొత్తూరు, గౌరి గూడెం,సిద్ధారం,సదాశివపేట గ్రామాల్లో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో ప్రచారం ముమ్మారంగా సాగించారు. గ్రామాల్లోని ప్రజలు ఆమెను ఆహ్వానించారు. గ్రామపంచాయతీలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల లోపు నిరుపేదలకు ఊహించని రీతిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వారికే ఘనత దక్కింది అనటంలో అతిశయోక్తి లేదు. ఉచిత కరెంట్,ఉచిత ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు,రైతు బోనస్ వంటి సక్సెస్ఫుల్ ప్రోగ్రాంతో ప్రజలకు చక్కగా అందిస్తూ, అభివృద్ధి బాటలో ప్రజా పాలన అందిస్తున్నారని, అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపుకు బాటలు వేస్తాయని, ప్రజలకు తెలియజేశారు. అభివృద్ధి చేసే వ్యక్తిని ఆదరించుకోండి, గెలిపించుకోండి, దీనివలన గ్రామపంచాయతీకి అభివృద్ధికి తిరుగు ఉండదని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ అంటే పంచాయతీకి మొదటి వ్యక్తి అని, మంచి పేరున్న అభివృద్ధి చేసే వ్యక్తిని మీరు ఎంచుకొని అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే భవిష్యత్తు లో అభివృద్ధి చూసుకునే పని ఉండదని,ఓటర్ మహాశయులకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి చూపించాము,కాబట్టి మన కోసం తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం,జనసేన, వైఎస్ ఆర్ సీపీ అన్ని పార్టీలు మద్దతు లభిస్తుందని అభివృద్ధి కోరుకుంటున్నారు కాబట్టి అందరూ మద్దతు తెలియ చేస్తున్నారు కాబట్టి అభ్యర్థులని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్,దూదిపాళ్ల రాంబాబు, ఆంగోతు రామారావు,షరీఫ్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి సర్పంచ్ అభ్యర్థులు,వార్డు మెంబర్లు, అన్ని పార్టీల అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండో విడత సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా విజయం సాధించిన వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున శుభాకాంక్షలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. 42% బీసీ రిజర్వేషన్ అధికారికంగా వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య గారు చెప్పడం ఒక విధంగా రాష్ట్రంలో మోసం చేయడమే. బిజెపి ఎంపీ (రాజ్యసభ) అయిన ఆర్. కృష్ణయ్య గారు బీసీ ల పై ప్రేమ ఉంటే రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ కి పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద ఉన్నది బీజేపీ కి బీసీ ల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లు పాస్ చేయించాలి. చేయవలసిన పని చేయకుండా కేవలం ఎన్నికలు వద్దు అనడం. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు చేస్తున్న కృషిని శంకించడమే కాంగ్రెస్ ప్రభుత్వం 42%బీసీ రిజర్వేషన్ విషయంలో క్లారిటీ గా యుంది. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల అత్యధిక పంచాయతీలు సాధించేలా కృషి చేయాలని కోరారు.

## సైబర్ క్రైమ్ ఆన్లైన్ యాప్ పై పూర్తి అవగాహన ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సైబర్ క్రైమ్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డబ్బును బదిలీ చేయమని, నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఎటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని అన్నారు. ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, ఫోటోలు, వీడియోల మార్పు చేయడం, మహిళలు, చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ ప్రొఫైల్ మోసాలు, డిజిటల్ వేదికల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిఐ నరేష్, ఎస్సై విజయ్ కుమార్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి**

**నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్రవ్యాప్త పోరాటం**

**సమస్యల సాధన కోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం**

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

**టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా టి. సంతోష్ చక్రవర్తి ఎన్నిక**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు.

ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,




స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా,మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్,బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని,అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు.సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని,జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు.భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్,పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్,అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి.సంతోష్ చక్రవర్తి,కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్,మందడపు మనోహర్,వేల్పుల నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్,మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు.తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన జర్నలిస్టులకు కూడా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ, మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని,అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని, జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని, అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.

## టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

### నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి
### ఆర్అండ్‌బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్

హైదరాబాద్,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు.రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్ట్రక్చరల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, 60శాతం , ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స్ 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం శాతం పూర్తయ్యాయని చెప్పారు. 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,ఆఇఅ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ఉపాధి చట్టం రద్దుకు యత్నం?

### దాని స్థానే కొత్త బిల్లుకు రూపకల్పన

న్యూఢిల్లీ,డిసెంబర్15(ప్రజాజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీని స్థానంలో గ్రామీణులకు ఉపాధి కోసం కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్‌సభ సభ్యులకు అందించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో తీసుకొచ్చారు. ఇప్పుడు దాన్ని రద్దు చేసి కొత్తగా.. వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ బిల్లు, 2025ను తీసుకు రానున్నట్లు సమాచారం. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధిని సాధించే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సంవత్సరంలో 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధికి హామీని ఇవ్వడంతో పాటు సంపన్న, సుస్థిర గ్రామీణ భారత్‌ను సాధించడం వంటి లక్ష్యాలను కొత్త చట్టంలో ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. ఇటీవలే గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును.. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చిన సంగతి తెలిసిందే. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.

## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

### ఇండియా కటమికి దానితో సంబంధం లేదు
### కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య

శ్రీనగర్,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్‌సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహారంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్... గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే ఆయన ఈమేరకు స్పందించారు.'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రంలోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసా మార్గంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

## ఉత్తరాదిలో పెరిగిన చలి

### ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం

న్యూఢిల్లీ,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100 కు పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థితి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ ఆధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తన్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితిలు దృష్ట్యా పలు విమానాలు రద్దు కాగా, మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్ సైట్స్ కి వెళ్లి చెక్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

## గాయకుడు బాలు
# అందరివాడు

మొదటిపేజీ తరువాయి..

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (ఞాఖ అరజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు.
తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.



## కామారెడ్డి జిల్లాలో దారుణం

మొదటిపేజీ తరువాయి..

అడియాశలుగా మిగిలిపోయాయి. సర్పంచ్ ఎన్నికల కోసం భారీగా డబ్బులు వెచ్చించి ప్రచారాలు నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. ఇంత చేసినా కూడా కొంతమందిని మాత్రమే సర్పంచ్ పీఠం వరించింది. మరికొందరు గెలుస్తామని ధీమాగా ఉన్నవారు సైతం ఓటమి చెందారు. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు



కక్షలకు దారి తీశాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే కామారెడ్డిలో మాత్రం అంతా రివర్స్ అయ్యింది. గెలిచిన అభ్యర్థికి చెందిన బంధువులు.. ఓడిపోయిన అభ్యర్థిపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేయడం సంచలనంగా మారింది. జిల్లాలోని సోమార్‌పేటలో ఎన్నికల కక్షలు భగ్గుమన్నాయి. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి బాలరాజును గెలిచిన సర్పంచ్ తమ్ముడు ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురుకు గాయపడ్డారు. వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థి పాపయ్య తమ్ముడు చిరంజీవికి, ప్రత్యర్థి బాలరాజు వర్గంతో గొడవ జరిగింది. చిన్న గొడవ కాస్తా చిలికి చిలికి గాలివానగా మారింది. ఆవేశంతో ఊగిపోయిన గెలిచిన అభ్యర్థి తమ్ముడు.. బాలరాజును ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఓడిన అభ్యర్థి బాలరాజుతో పాటు గంజి భారతి, బాలమణి, స్వరూప, పద్మ సత్యవ్వలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పహల్గాం ఉగ్రదాడి కేసు

### జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు

న్యూఢిల్లీ,డిసెంబర్ 15(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారంనాడు జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ జాజిద్ జాట్ ను పేర్కొంది. హహల్గాం దాడి కేసులో లష్కరే తొయిబా, దాని ఫ్రంట్ ఆర్గనేజైషన్ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'తో సహా ఏడుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జిషీటు నమోదు చేసింది. హహల్గాం దాడిలో పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్ర, వాటిని బలపరచే సాక్ష్యాలను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. నిషేధిత ఎల్ఈటీ/టీఆర్ఎఫ్ సంస్థ ఈ కుట్రకు ప్రణాళిక రచించి దాన్ని అమలు చేసినట్టు తెలిపింది. మతం పేరు అడిగిమరీ పాక్ స్పాన్సర్డ్ ఉగ్రవాదులు ఈ దారుణానికి పాల్పడ్డారని, ఒక పౌరుడు సహా 25 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్నారని పేర్కొంది. ఈ మేరకు 1,597 పేజీల ఛార్జిషీటును ప్రత్యేక కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది. ఉగ్రదాడి అనంతరం జూలైలో చేపట్టిన ఆపరేషన్ మహదేవ్‌లో భారత బలగాలు మట్టుబెట్టిన ముగ్గురు పాక్ ఉగ్రవాదుల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఈ ఉగ్రవాదులను ఫైసల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానిగా పేర్కొంది.
ఈ ముగ్గురితో పాటు సాజిద్ జాట్, ఎల్ఈటీ/టీఆర్ఎఫ్‌పై వివిధ సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే కారణంగా జూన్ 22న అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌ల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఇంటరాగేషన్‌లో ఈ ఇద్దరూ దాడిలో ప్రమేయమున్న మరో ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఈ ముగ్గురూ ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసిన పాక్ ఉగ్రవాదులని అంగీకరించారు.పాక్‌కు చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు సాజిద్ జాట్. ఇతనిపై ఎన్ఐఏ రూ.10 లక్షల



రివార్డు కూడా ప్రకటించింది. అతని అసలు పేరు హబీబుల్లా మాలిక్. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కసూర్ జిల్లావాసి. సైపుల్లా, నోమి, నూమన్, లంగ్డా, అలీ సాజిద్, ఉస్మాన్ హబీబ్, షాని అనే పేర్లు కూడా ఇతనికి ఉన్నాయి. టీఆర్ఎఫ్ టాప్ కమాండర్‌గా జమ్మూకశ్మీర్‌లో జరిగిన పలు ప్రధాన ఉగ్రదాడుల్లో ఇతని ప్రమేయం ఉంది. 2022 అక్టోబర్‌లో యూఏపీఏ కింద అధికారికంగా వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో ఎల్ఈటీ ప్రధాన కార్యాలయం నుంచి ఇతను భారత్‌లో ఉగ్రవాదాన్ని నడిపించే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారంటూ సాజిత్ జాట్‌పై పలు ఛార్జిషీటు సైతం ఎన్ఐఏ నమోదు చేసింది. కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత టెర్రర్ నెట్‌వర్క్‌ను నడుపుతున్న అత్యత ప్రమాదకరమైన వ్యక్తుల్లో ఒకరిగా సాజిద్‌ను భద్రతా సంస్థలు చెబుతున్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967